




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








సంపుటి :04 సంచిక : 367 ఆంధ్ర ప్రదేశ్ సంపాదకులు బి .అనిల్ కుమార్ గురువారం ఆగస్టు 07 2025


### అమిత్ షాపై పరువునష్టం కేసులో

# రాహుల్ గాంధీకి ఊరట

కోర్టుకు హాజరవడంతో వెంటనే బెయిల్ మంజూరు చేసిన న్యాయస్థానం

2018లో రాహుల్ చేసిన వ్యాఖ్యలపై దాఖలైన కేసు

రాహుల్ రాక సందర్భంగా చాయ్‌బాసాలో కట్టుదిట్టమైన భద్రత

8



# కాంగ్రెస్ ధర్నా బీసీల కోసం కాదు... ముస్లింల కోసం: బండి సంజయ్

బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న ధర్నాపై కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ చేస్తున్న ధర్నా బీసీల కోసం కాదని... ముస్లింలకు 100 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకే జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తోందని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ పై కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని బండి సంజయ్ అన్నారు. మైనార్టీ ఓట్ల కోసం ముస్లిం డిక్లరేషన్ ను అమలు చేయాలనుకుంటోందని విమర్శించారు. బీసీలను కాంగ్రెస్ మోసం చేస్తోందని అన్నారు. కాంగ్రెస్ కు బీసీలు వ్యతిరేకంగా ఉన్నారని చెప్పారు. బీసీలకు రిజర్వేషన్లు 5 శాతం పెంచి, ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు కల్పించే కుట్ర కాంగ్రెస్ చేస్తోందని సంజయ్ మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే బిల్లుకు తాము మద్దతిస్తామని... లేకపోతే బిల్లును అడ్డుకుంటామని చెప్పారు. 50 ఏళ్ల కాంగ్రెస్



పాలనలో ఎప్పుడైనా బీసీని ప్రధాని చేసిందా? అని ప్రశ్నించారు. ఉమ్మడి ఏపీలో 48 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా? అని అడిగారు. కేంద్రంపై నెపం మోపి బీసీ రిజర్వేషన్ల నుంచి తప్పుకోవాలని కాంగ్రెస్ చూస్తోందని విమర్శించారు. బెంగాల్, బీహార్, యూపీ తరహాలో తెలంగాణలోనూ కాంగ్రెస్ కనుమరుగు అవుతుందని జోస్యం చెప్పారు

# బీసీ రిజర్వేషన్లను ఆమోదించేంత వరకు తమ పోరాటం కొనసాగుతుంది

రాహుల్ గాంధీ ఆశయం మేరకు తమ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ బిల్లు తీసుకొచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లును అసెంబ్లీలో పాస్ చేశామని చెప్పారు. దేశానికి ఆదర్శంగా నిలిచేలా తెలంగాణలో కులగణన జరిగిందని అన్నారు. దేశ వ్యాప్తంగా కులగణన జరగాలని భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని గుర్తు చేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న బీసీ ధర్నాలో ప్రసంగిస్తూ రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ అసెంబ్లీ పంపిన బిల్లులు రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉన్నాయని రేవంత్ అన్నారు. రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం ఇచ్చేందుకు ఆమె అపాయింట్‌మెంట్ కోరామని... అయితే,



రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దొరకలేదని చెప్పారు. తమకు అపాయింట్‌మెంట్ ఇవ్వొద్దని రాష్ట్రపతిపై ప్రధాని మోదీ ఒత్తిడి తెచ్చారనేది తమ అనుమానమని అన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. రిజర్వేషన్ బిల్లుకు మోదీ మద్దతు ఇవ్వకపోతే... మోదీని గద్దె దించి, రాహుల్ ను ప్రధాని చేసుకుని... బీసీ రిజర్వేషన్లను సాధించుకుంటామని అన్నారు.

# 20 లక్షల ఉద్యోగాల కల్పనకు అందరం కష్టపడి పనిచేస్తున్నాం

-'సోలార్, విండ్ ఎనర్జీ టాలెంట్ హబ్ గా ఆంధ్రప్రదేశ్' అనే అంశంపై సదస్సు

-విజయవాడ నోవాటెల్ హెూటల్ లో కార్యక్రమం -ముఖ్య అతిథిగా మంత్రి నారా లోకేశ్




మారుతున్న కాలానికి అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం ద్వారా భవిష్యత్ లో అద్భుతమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. విజయవాడ నోవాటెల్ హెూటల్ లో 'సోలార్, విండ్ ఎనర్జీ టాలెంట్ హబ్ గా ఆంధ్రప్రదేశ్' అనే అంశంపై ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్, స్వనీతి ఇనీషియేటివ్ సంయుక్తంగా నిర్వహించిన గ్రీన్ ఎనర్జీ కాన్ఫరెన్స్ కు మంత్రి నారా లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కాన్ఫరెన్స్ కేవలం దేశ గ్రీన్ ఎనర్జీ భవిష్యత్ ను శక్తివంతం చేయడం, సౌర, పవన శక్తికి నైపుణ్య హబ్ గా ఏపీని తీర్చిదిద్దడమే కాదు.. ప్రపంచ గ్రీన్ ఎనర్జీ భవిష్యత్ ను శక్తివంతం చేసే దిశగా ఈ కాన్ఫరెన్స్ ను నిర్వహించడం జరుగుతోంది. తద్వారా మన యువతకు ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి అని వెల్లడించారు.

8



# బీసీలను కాంగ్రెస్, బీజేపీ మోసం చేస్తున్నాయి

బీసీల కోసం జాగృతి తరపున అనేక పోరాటాలు నిర్వహించబోతున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తెలిపారు. తెలంగాణ అస్తిత్వం, వనరులు, సాంస్కృతిక వైరుధ్య పరిరక్షణ కోసం ఏర్పాటైనదే జాగృతి అని చెప్పారు. తెలంగాణ సమయంలో కేసీఆర్ చెప్పినట్టుగా జాగృతి ముందుకెళ్లిందని తెలిపారు. జయశంకర్ సార్ ఆలోచనలను తు.చ. తప్పకుండా పాటించామని చెప్పారు. జూబ్లీహిల్స్ లోని కార్యాలయంలో ఈరోజు జాగృతి ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. బీసీలను కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు మోసం చేస్తున్నాయని కవిత అన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ధర్నాపై విమర్శలు గుప్పించారు. ఈ ధర్నా వల్ల ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. రాష్ట్రపతి అపాయింట్ మెంట్ తీసుకుని అఖిలపక్షాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై అన్ని పార్టీల నేతలకు ప్రభుత్వం లేఖలు రాయాలని చెప్పారు. ఈ నెల 15లోపు జాగృతి నూతన కమిటీల ఏర్పాటు ఉంటుందని కవిత తెలిపారు. జాగృతిలోకి వచ్చేందుకు ఎంతో మంది రెడీగా ఉన్నారని... తమకు అన్ని వర్గాల మద్దతు ఉందని చెప్పారు

### జన్ ధన్ ఖాతాదారులకు

# రీ-కేవైసీ తప్పనిసరి

దేశవ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక శిబిరాల ఏర్పాటు

రీ-కేవైసీ పూర్తి చేయడానికి సెప్టెంబర్ 30 ఆఖరి గడువు

గడువులోగా పూర్తి చేయకపోతే ఖాతా లావాదేవీలపై ఆంక్షలు

జన్ ధన్ యోజన పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం



8

# సబితా ఇంద్రారెడ్డికి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలి: హరీశ్ రావు

-సబిత పట్ల కాంగ్రెస్ నేతలు వ్యవహరించిన తీరు దారుణం అంటూ హరీశ్ ఆగ్రహం

-మహిళా శాసనసభ్యురాలి పట్ల దౌర్జన్యం సిగ్గుచేటని వ్యాఖ్య

-ప్రజాక్షేత్రంలో మీ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామన్న హరీశ్

8





### లిక్కర్ కేసు గురించి

# ఎవరూ మాట్లాడొద్దు

మంత్రులకు చంద్రబాబు హెచ్చరిక -లిక్కర్ కేసును సిట్ విచారిస్తోందన్న చంద్రబాబు

-కేసు గురించి కానీ, అరెస్టుల గురించి కానీ మాట్లాడొద్దని ఆదేశం

-కూటమి ఎమ్మెల్యేలంతా క్షేత్ర స్థాయిలోకి వెళ్లాలన్న ముఖ్యమంత్రి

ఏపీ మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక హెచ్చరిక జారీ చేశారు. లిక్కర్ కేసుపై కానీ, ఈ కేసులో జరుగుతున్న అరెస్టులపై కానీ మంత్రులు ఎవరూ మాట్లాడవద్దని హెచ్చరించారు. ఈ కేసులో సిట్ విచారణ జరుపుతోందని... దీనిపై ఎవరూ మాట్లాడవద్దని చెప్పారు. ఇదే సమయంలో కూటమి ఎమ్మెల్యేలకు చంద్రబాబు కీలక సూచన చేశారు. ఎమ్మెల్యేలకు ఈ ఏడాది హాలిడే టైమ్ అయిపోయిందని... ఇకపై అందరూ యాక్టివ్ అయి ప్రజల్లోకి వెళ్లాలని చెప్పారు. క్షేత్ర స్థాయిలోకి వెళ్లి ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి వెళ్లేలా పనిచేయాలని సూచించారు. మరోవైపు గత ప్రభుత్వ హయాంలో అమలు చేసిన మద్యం విధానం వల్ల రాష్ట్రానికి రూ. 3,200 కోట్ల నష్టం వాటిల్లిందని సిట్ తెలిపింది. ఈ కేసులో 12 మందిని అరెస్ట్ చేశామని... మరో 12 మందిపై నాన్ బెయిలబుల్ వారెంట్లు ఉన్నాయని వెల్లడించింది.

# కొండెక్కిన పూల ధరలు.

కడియం, వివాహాది శుభముహూర్తాలు, మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే శ్రావణ శుక్రవారం వ్రతాలు ఒకేసారి వస్తే పువ్వులకు ఉండే డిమాండ్ తో పూల ధరలకు రెక్కలు వచ్చాయి. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి రూరల్ కడియం మండలం కడియపులంక అంతర్రాష్ట్ర పూల మార్కెట్ అమ్మకం, కొనుగోలుదారులతో బుధవారం తిక్కిరిసిపోయింది. ప్రస్తుత సీజన్‌లో ఉభయగోదావరి జిల్లాలో పూల దిగుబడులు అంతగా లేకపోవడంతో కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలతో పాటు చిత్తూరు జిల్లా నుండి ఉండే బంతి, చామంతి, గులాబీ వంటి రకాలను టన్నులు కొలది ఈ మార్కెట్ కు దిగుమతి చేసుకున్నారు. అలాగే వివాహాది శుభకార్యాలకు కావలసిన డెకరేషన్ పువ్వులను బెంగళూరు ప్రాంతాల నుంచి ప్రత్యేకంగా ఈ మార్కెట్ కు తీసుకువచ్చారు. అలాగే వివాహ ముహూర్తం ఉండడంతో ఈ పూలకు ఎక్కడలేని డిమాండ్ వచ్చింది. అంతేగాక శ్రావణ శుక్రవారంకు అవసరమైన పూల కొనుగోలుకు కూడా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ తదితర జిల్లాలతో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి కొనుగోలుదారులు వచ్చి పూలను కొనుగోలు చేసి తీసుకువెళుతున్నారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల నుంచి కొనుగోలుకు వ్యాపారులు తరలివచ్చారు.. అంతేగాక ఆర్డర్లపై స్థానిక పూల వ్యాపారులు ఆర్టీసీ బస్సులు ద్వారా ఎగుమతులు చేపట్టారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గల కడియం, ఆలమూరు, ఆత్రేయపురం మండలాలలో సాగయ్యే కనకాంబరం, లిల్లీ, మల్లి, జాజులు, గులాబీ వంటి పూల పంటలు దారుణంగా దిగుబడి తగ్గింది. అందువల్ల ప్రస్తుత సీజన్లో వాటి ధరలు మరింత అధికమయ్యాయి. బుధవారం కడియపులంక పూల మార్కెట్లో పూల ధరలు ఈ విధంగా ఉన్నాయి.



చామంతి కేజీ రూ.400-450,
వైట్ చామంతి రూ.460,
ఎరుపు చామంతి రూ. 400,
నీలం చామంతి రూ. 300,
బంతి రూ.100 నుంచి 120,
కనకాంబరాల బారు రూ. 150- నుంచి 170,
గులాబీ రూ.250,
జాజులు రూ.600,
లిల్లీ రూ. 450,
మల్లి రూ. 1000,
హైబ్రిడ్ గులాబీ కట్ట రూ.250.

# తర్లు పాడు మండలంలో తల్లిపాల వారోత్సవాలు

తర్లుపాడు



మండలంలోని నాగళ్ళ ముడుపు పంచాయతీ పరిధిలో గల అంగన్వాడీ కేంద్రం లో సూపర్వైజర్ లక్ష్మిఅధ్యక్షతన తల్లి పాల వారోత్సవాలు ఘనంగ నిర్వహించారు ఈ సందర్భంగా సూపర్వైజర్ లక్ష్మి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లిపాలు దోహదపడతాయనిశిశువు పుట్టిన దగ్గర నుంచి రెండేళ్ల వయస్సు వచ్చే వరకు తల్లిపాలు పట్టించాలన్నారు. తల్లిపాలు బిడ్డ మానసిక, శారీరకంగా ఎదుగులకు ఉపయోగపడతాయన్నారుప్రతి పల్లెలోనూ తల్లిపాల ప్రాముఖ్యతపై చర్చ జరగాలన్నారు. పిల్లల్లో వ్యాధినిరోధకశక్తి పెరగడానికి తల్లిపాలు ఎంతో దోహదపడతాయన్నారు ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్ లక్ష్మి అంగన్వాడీ టీచర్స్ హనుమాన్ జలి మాల కొండమ్మ నజీమా ఆయాలు గర్భవతులు బాలింతలుతదితరులు పాల్గొన్నారు

# రక్త దాతలే.. ప్రాణదాతలు. -మాజీమంత్రి వేణు.



కడియం, కడియం మండలం బుర్రిలంకలో రూరల్ వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు కొత్తపల్లి శివాజీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి దివంగత జక్కంపూడి రామ్మోహన్ రావు 72వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కొత్తపల్లి సోదరులు ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరంలో సుమారు 110 మంది యువకులు రక్త దానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ మంత్రి, జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు చెల్లుబోయిన వేణు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, పార్లమెంటరీ ఇంచార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ లు మాట్లాడుతూ రక్త దాతలు అందరూ ప్రాణదాతలతో సమానమని, జక్కంపూడి జయంతి సందర్భంగా ప్రతి ఏటా రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్న కొత్తపల్లి సోదరులు మూర్తి, శివాజీ అభినంద నీయులన్నారు. బుర్రిలంక గ్రామం రక్త దాన శిబిరాలకు, రక్త దాతలకు నిలయంగా మారిందని, నేటి యువత బుర్రిలంక గ్రామాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చందన నాగేశ్వర్, ఆకుల వీర్రాజు, గిరజాల బాబు, వై. స్టాలిన్, సాపిరెడ్డి సూరిబాబు, తాడాల చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం

# జిల్లా 17వ మహాసభలను జయప్రదం చేయండి.

హనుమంతునిపాడు :ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ప్రకాశం జిల్లా 17వ జిల్లా మహాసభలు ఆగస్టు 12 13 తేదీలలో కనిగిరిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల ఆంజనేయులు తెలిపారు మహాసభల కరపత్ర ప్రచార కార్యక్రమంలో పాల్గొని వీరు మాట్లాడినారు 1993లో అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య నాయకత్వంలో కష్టజీవుల హక్కుల కోసం సంఘాన్ని ఏర్పాటు చేశారని నేటికీ దేశంలో 65 శాతం ప్రజలు వ్యవసాయ రంగం మీదే ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు దేశవ్యాప్తంగా కోటి మంది సభ్యులతో విస్తరించి ఉన్నటువంటి వ్యవసాయ కార్మిక సంఘం పేదలకు ప్రభుత్వ భూములు పంచాలని అక్రమార్కుల నుండి భూఆశ్రమంలో ఆపాలని అర్హులకు పక్కా గృహాలు ఇంటి స్థలాలు ఇవ్వాలని అణగారిన వర్గాలపై జరుగుతున్న అరికట్టాలని ప్రభుత్వ విద్యను పేదలకు దూరం చేసే చర్యలు ఉన్న నిలువరించాలని అనేక సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఇలాంటి ఉద్యమాలను సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలను ప్రజా సమస్యలపై పోరాటాలను ఈ మహాసభ రూపొందించనున్నట్లు తెలిపారు మహాసభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ భూములను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే దుర్మార్గపు చర్యలను విరమించుకోవాలని వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుండి బయటకు తీసుకురావాలని రైతు కూలీల సమస్యల కోసం వ్యవసాయ రంగం పరిరక్షణ కోసం గ్రామీణ ప్రజల జీవన విధానాలు మెరుగు కోసం మెరుగైన ఉపాధి పని దినాలు పెంచడం కొరకు కనీస వేతనాలు అమలు చేయడం కొరకు ఈ మహాసభలు దోహదపడతాయని తెలిపారు కనిగిరిలో 12వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రతినిధుల సభ ప్రారంభమవుతుందని తెలిపారు మధ్యాహ్నా భోజన అనంతరంర్యాలీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు ఈ సభకు రాష్ట్ర నాయకులతో పాటు జిల్లా నలుమూలల నుండి ప్రతినిధులు



హాజరవుతున్నారని ఈ మహాసభలో విజయవంతం చేయుటకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు

# అరుణోదయ వార్షికోత్సవ

# వేడుకల్లో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే





కావలి,
అరుణోదయా క్లాత్ మార్కెట్ 44వ వార్షికోత్సవ వేడుకల్లో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి బుధవారం పాల్గొన్నారు. మార్కెట్ కు విచ్చేసిన ఎమ్మెల్యే కు మార్కెట్ కమిటీ ప్రతినిధులు, వ్యాపారస్తులు ఘన స్వాగతం పలికారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రసాదాన్ని స్వీకరించి వ్యాపారం దినదినాభివృద్ధి జరగాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కావలి కీర్తి ప్రతిష్టలు పెంచడంలో దివంగత దొడ్ల రామచంద్రారెడ్డి మరియు ఆర్యవైశుౄల పాత్రఎనలేనిదని కొనియాడారు. జవహర్ భారతిని స్థాపించి ఎంతోమంది విద్యార్థులకు కావలి పట్టణాన్ని నిలయం చేసిన వ్యక్తి దొడ్ల రామచంద్రారెడ్డి అని, అలాగే 44 ఏళ్ళ క్రితమే వస్త్ర వ్యాపారానికి కాంప్లెక్స్ స్థాపించి, మినీ ముంబైగా పేరు ప్రాఖ్యతలు వైష్యులు తీసుకు రావడం జరిగిందని తెలిపారు. అందరి ఆతరాభిమానాలు చూరగొంటూ వస్త్ర వ్యాపారం ఇలాగే దినదినాభివృద్ధి జరగాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పోతుగంటి అలేఖ్య, బిజెపి నాయకులు కందుకూరి సత్యనారాయణ, సివిసి సత్యం, సుధీర్,వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు ఆలయ కమిటీ అధ్యక్షుడు బచ్చు వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు..

# కందుకూరులో అలరించిన ప్రజానాట్యమండలి కళా నృత్య ప్రదర్శన

కందుకూరు,
100 సంవత్సరాల ఉద్యమ చరిత్ర కలిగి స్వాతంత్రానికి ముందు తదుపరి భారతదేశంలోని పేద బలహీనవర్గ, కార్మిక, కర్షక, రైతు కూలీ, విద్యార్థి, యువజన, మహిళల హక్కుల సాధన సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని ఉద్యమాలతో ముందుకు సాగుతున్న సిపిఐ 25వ రాష్ట్ర మహాసభలు ఒంగోలు నగరంలో ఈనెల 20 నుండి 25 వరకు జరుగుతున్న సందర్భంలో ఒంగోలు ప్రజానాట్యమండలి నృత్య బృందం సిపిఐ 28 వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ బయలుదేరిన ప్రజానాట్యమండలి నృత్య బృందం బుధవారం కందుకూరు పట్టణానికి చేరుకుంది. ప్రజానాట్యమలి నృత్య బృందానికి కందుకూరు సిపిఐ నాయకులు ఘన స్వాగతం పలికారు. పట్టణంలో పోస్ట్ ఆఫీస్ సెంటర్ డిపో సెంటర్ ఎన్టీఆర్ బొమ్మ సెంటర్ వద్ద కాలికి గజ్జలు కట్టి, కోలన్న ఆడుతూ కమ్యూనిస్టు అంటే ఇలా ఉంటారా అన్నట్లు ఈనాటి యువతరానికి తెలియజేస్తూ సిపిఐ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని కళా ప్రదర్శన నిర్వహించారు. ఆ కళా ప్రదర్శన ప్రతి ఒక్కరిని అలరించి ఆలోచింపజేసింది. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి పి. మాలకొండయ్య మాట్లాడుతూ దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి పునాది అయినా ప్రకాశం జిల్లాలో సిపిఐ రాష్ట్ర మహాసభలు నిర్వహించటం చాలా ఆనందంగా ఉందని అన్నారు. అధికారంలో



ఉన్న లేకున్నా నిరంతరం ప్రజల పక్షాన నిలబడి ఉద్యమించిన ఘనచరిత్ర సిపిఐకే సొంతమని అన్నారు. సిపిఐ రాష్ట్ర మహాసభలు దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమానికి పునాది ఇచ్చిన కొత్త పట్టణం లాంటి గ్రామం ఉన్న ప్రకాశం జిల్లా ఒంగోలు నగరంలో జరగటం మరళా కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తికి దోహదపడుతుందని అన్నారు. మహాసభలను విజయవంతం చేయాల్సిన బాధ్యత పేద రైతు కూలీలు విద్యార్థులపై ఉందని ఈనెల 23న ఒంగోలు నగరంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు మాట్లాడుతూ భారతదేశంలో 100 సంవత్సరాలుగా నిరంతరం నమ్మిన సిద్ధాంతం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్లవేళలా బూర్జువా ప్రభుత్వాల కుట్రలు, కుతంత్రాలు ప్రజల కష్టాల గురించి నిరంతరం ఎర్రజెండా అండతో ఆలు పెరగని ఉద్యమాలు నిర్వహించి ప్రజల పక్షాన భారత



కమ్యూనిస్టు పార్టీ నిరంతరం ఉద్యమిస్తూ ప్రజలకు అండగా ఉందని అలాంటి ఎర్రజెండా మహాసభలు ఒంగోలు నగరంలో జరుగుతున్న సందర్భంలో విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజానాట్యమండలి కళా ప్రదర్శన జాత కందుకూరు నుండి పోకూరు, వలేటి వారి పాలెం మీదుగా పామూరు కి చేరుకుంటుందని అక్కడి నుండి రాత్రికి కనిగిరికి చేరుకుంటుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆనందమోహన్, దుర్గాప్రసాద్, ఉప్పుటూరి మాధవరావు, బాల బ్రహ్మాచారి, కోటేశ్వరరావు, హరిబాబు, నరసయ్య, కాకుమారి రవణమ్మ, పులి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# మా ఇండ్లకు స్మార్ట్ మీటర్లు బిగించవద్దు,

## ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాలి...
## ప్రజా సంఘాల డిమాండ్

వెలిగండ్ల :
కేంద్ర మోడీ ప్రభుత్వం ఆదేశంతో విద్యుత్తు రంగప్రవేటీ కారణలో భాగంగా ఆదానీకంపెనీకి స్మార్ట్ మీటర్ల బిగింపుకు అనుమతించింది. స్మార్ట్ మీటర్ల బిగింపు విద్యుత్ వినియోగదారులందరికీ వర్తక, వాణిజ్య, పరిశ్రమ, వ్యవసాయం ,చిన్న ,మధ్యతరగతి, ఉన్నత గృహ వినియోగదారులందరూ ప్రమాదకర చర్య అని మండల ప్రజా సంఘాల కన్వీనర్ రాయళ్ల మాలకొండయ్య అన్నారు. బుధవారం మా ఇంటికి విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించవద్దు అని వెలిగండ్ల మండల కేంద్రంలో విద్యుత్తు వినియోగదారులకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేయడం జరిగినది. అనంతరం వారు మాట్లాడుతూ స్మార్ట్ నేతల బిగింపుకు అయ్యే ఖర్చు సింగిల్ ఫేస్ కు 9000 త్రీఫేస్కు 18000 చొప్పున అయ్యే ఖర్చును కూడా 93 నెలల్లో వినియోగదారులు వద్ద వసూలు చేయడానికి పూనుకున్నదని, దానికి రాష్ట్రములో ఉన్న కూటమి ప్రభుత్వం కూడా తోడైందని వారన్నారు. జగన్ ప్రభుత్వం అదాని నుండి ముడుపులు తీసుకుని 25 సంవత్సరాల ఒప్పందంతో లక్ష కోట్ల భారాన్ని ప్రజలపై మోపిందని స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే పగలగొట్టండి మేము అధికారంలోకి వస్తే వీటిని రద్దు చేస్తాము అని నెల్లూరు బహిరంగ సభలో 144వ రోజు పాదయాత్ర సందర్భంగా అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఉన్నత విద్యా శాఖ మంత్రి నారాలోకేష్ చెప్పడం జరిగింది. పాదయాత్రలో చెప్పిన మాట నిలబెట్టుకుని వినియోగదారులకి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటివరకు పేపర్ బిల్లు ద్వారా వచ్చే వివరాలు చూసి వినియోగదారులు ఎన్ని యూనిట్లు వాడింది, యూనిట్ అయిన ఖర్చు ఎంత, ఏ ఏ చార్జీలు అదనంగా పడ్డాయో తెలుసుకొని అవకాశం ఉందని, బిల్లు కట్టడానికి సమయము ఆలస్యమైతే ఫైన్ తో బిల్లు కట్టడానికి అవకాశం కల్పించారని,విద్యుత్తు సరఫరాఆగిపోకుండా ఉన్నదనీ, కానీ స్మార్ట్ మీటర్స్ ద్వారా సెల్ ఫోన్స్ మాత్రమే ముందుగా రీచార్జి చేసుకోవాలి ,మనం కట్టిన డబ్బు అయిపోగానే ముందు హెచ్చరిక లేకుండానే కరెంటు ఆగిపోతుందని ,పీక్ అవర్స్ డిమాండ్ పేరుతో వినియోగదారులపై అదనపు భారాలు మోపడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకున్నాయని, దీని దృష్టిలో పెట్టుకొని వెంటనే స్మార్ట్ మెటల్ బిగింపు ఉపసంహరించుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం విద్యుత్తు ఏఈ షేక్ రసూల్ అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జీఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కండే బాలకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మండల నాయకుడు శ్రీకాంత్, రైతు సంఘం నాయకులు బాలు నర్సిరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి - ఎఐటియుసి.

అక్షర విజేత, పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ దశలవారీ ఆందోళనా కార్యక్రమాల్లో భాగంగా బుధవారం సిపాయిపేట భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన కార్మిక సంఘాల సమావేశం లో ఆయన మాట్లాడారు. సమావేశానికి ఎఐటియుసి ఏరియా కమిటీ అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు అధ్యక్షత వహించారు. వీర్రాజు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలు చిరకాలంగా పరిష్కారానికి నోచుకోలేదని , దఫాదఫాలుగా ఉద్యమాలు చేసినా అధికారులు స్పందించడం లేదన్నారు. పారిశుద్ధ్య, ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం ఇవ్వడం లేదని, ఉద్యోగులనే పేరుతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని అన్నారు. సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్రవ్యాప్త సమ్మెకు నోటీసు ఇచ్చామని, ప్రభుత్వం తగు చర్యలు తీసుకోని పక్షంలో సమ్మె అనివార్యమని ఓసూరి స్పష్టం



చేశారు.

రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి సోమసుందర్ మాట్లాడుతూ ఉద్యోగులకు, కార్మికులకు పీఆర్సీ వెంటనే ప్రకటించాలని, మున్సిపల్ కార్మికులకు పెండింగు డిఎ బకాయిలు చెల్లించాలని, ఎరండ్ లీవులు సొమ్ము చెల్లించాలని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు.

ఎఐటియుసి ఏరియా కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ సమాజంలో అట్టడుగున జీవిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కనీసవేతనాలు ఇవ్వాలని, వారికి సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు.

ఏరియా కమిటీ కార్యదర్శి మందలపర్తి హరీష్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి



తాడికొండ శ్రీనివాసరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కే.చంద్రరావు, ఎం .కాటమరాజు, యు.నాగరాజు, మార్కెట్ యార్డ్ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకుడు మేళం నాగేశ్వరరావు, ఎస్.డబ్ల్యూ.సి. గోడౌన్స్ యూనియన్ నాయకులు మ

మాదాసు సత్యనారాయణ, యాండ్రపు ఆంజనేయులు, అనుబంధం మినీ ట్రక్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కర్రి వీర వెంకట సత్యనారాయణ, మాడిమి అచ్చిబాబు మాట్లాడుతూ మున్సిపల్ వర్కర్స్ పోరాటానికి సంఘీభావం తెలిపారు.

# మ్యాథ్స్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల స్వీకరణ



అక్షర విజేత రావులపాలెం

డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ప్రభుత్వ జూనియర్ కళాశాలో మ్యాథ్స్ లెక్చరరే గెస్టు ప్యాకల్టీ పోస్టుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్.వి. సూర్య నారాయంణ రెడ్డి మంగళవారం ఒకప్రకటనలో తెలిపారు ఈనెల 12 న సాయంత్రం 5 గంటలతో దరఖాస్తుల గడువు ముగుస్తుంది ఇంటర్వ్యూ తేదీ తరువాత తెలియచేస్తామని ఆశక్తి కలవారు దరఖాస్తులు చేసుకొవాలన్నారు

# బిజెపి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



అక్షర విజేత, పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: తాడేపల్లిగూడెం టిడ్ కో కాలనీలో భారతీయ అంతా పార్టీ పట్టణ కార్యదర్శి రొక్కం నాగ బుజ్జి ఆధ్వర్యంలో ఏలూరు హాస్పిటల్ సౌజన్యంతో బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ నరిసే సోమేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఉచితంగా వైద్య సహాయం అందజేయటం హర్షనీయం అన్నారు. వైద్య పరీక్షల అనంతరం అవసరమైన వారికి మందు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు దువ్వ శ్రీను, రామ గాని సత్యనారాయణ పాల్గొన్నారు.?

# స్లేట్ పాఠశాల గుర్తింపు రద్దు చేసి ,క్రిమినల్ కేసులు నమోదు చేయ్యాలి

## పి .ఎస్. ఏ.. డి ఎస్ ఎఫ్., ఎస్ ఎస్ ఎ.విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్న మండల విద్యాశాఖ అధికారి ను సస్పెండ్ చేయ్యాలి

అక్షర విజేత మంత్రాలయం

మంత్రాలయం లోని స్లేట్ పాఠశాల ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగ వ్యవహరిస్తూ విద్యను దోపిడీ చేస్తున్నారని విద్యార్థి సంఘాలు నాయకులు ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ అసోసియేషన్ పి ఎస్ ఏ.రాష్ట్ర అధ్యక్షులు పాగంటి.రాజు అలాగే డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఫౌండర్ మహేంద్ర, సోషలిస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఎస్ ఎస్ ఏ. రాష్ట్ర అధ్యక్షులు శివప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ స్లేట్ పాఠశాల గుర్తింపు ను శశ్వతంగ రద్దు చేయ్యాలని డిమాండ్ చేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి కి వినతి పత్రం ఇవ్వటం జరిగింది.ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేకున్నా అనుకూలమైన వసతులు ఉన్నాయి అంటు పెట్టి రంగు రంగు కరపత్రాలతో తల్లితండ్రులను మోసం చేస్తున్నారని అన్నారు.

విద్యాను వ్యాపారం చేస్తూ వేలది రూపాయలు దండుకుంటు నాణ్యత లేని విద్యాని అందిస్తూన్నారని అలాగే రేకుల షెడ్డులలో పాఠశాలను చెపుతూ, గ్రౌండ్ లేకపోయినా క్యాలిఫై టీచర్స్ లేకపోయినా ఎలా అనుమతులు ఇస్తారని తెలిపారు.

వారికి మద్దతు పలుకుతూ

ముడుపులకు అమ్ముడు పోయిన మండల విద్యాశాఖ అధికారి ను తక్షణమే సస్పెండ్ చేయ్యాలి తెలియజేయ్యటం జరిగింది.స్పందించిన డిఈఓ



తక్షణమే విచారణ జరిపి వారి పై త్వరలోనే క్రీమినల్ కేసులు నమోదు చేస్తామని ,అందుకు భాధ్యలైన వారిని సస్పెండ్ చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి జెఎసి నాయకులు వంశీ,అంజి ,కిరణ్ తదితరులు పాల్గోన్నారు.

# కూటమి ప్రభుత్వం నుంచి ముచ్చుగిరి గ్రామస్తులు 20 కుటుంబాలు వైసీపీలోకి చేరిక

## -కండువాలు కప్పి పార్టీలో కి ఆహ్వానించిన జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి





అక్షర విజేత మంత్రాలయం (పెద్దకడుబూర్)

కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం పెద్దకడబూరు నియోజకవర్గంలో ముచ్చుగిరి గ్రామం లో కూటమి ప్రభుత్వం నుంచి వైసీపీలోకి 20 కుటుంబాలు రావడం జరిగింది. వారికి యువ నేత కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు వై .ప్రదీప్ రెడ్డి. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పెద్దకడబూరు రామ్మోహన్ రెడ్డి. మరియు ముచ్చుగిరి గ్రామస్తులు 20 కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు

# ఎల్ డి పేట మరియు కె కొట్టం రెవిన్యూ గ్రామాలలో పిలుస్తుంది కార్యక్రమం...

## -వ్యవసాయ శాఖ ఏవో చంద్రశేఖర్.

అక్షర విజేత కోటనందూరు.

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కె .కొట్టం మరియు ఎల్ డి పేట గ్రామలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే.జె.చంద్రశేఖర్ మాట్లాడుతూ వరి నారుమడిలో ఎరువులు 5 సెంట్ల నారుమడికి 2 కిలోలు యూరియా 1 కిలోలు పొటాష్. వేసుకోవాలి మరియు వరి నారుమడిలో జింక్ లోపాన్ని గమనిస్తే లీటరు నీటికి 2 గ్రాములు జింక్ సల్ఫేటు ద్రావణాన్ని పిచికారి చెయ్యాలి అని చెప్పడం జరిగింది .

మెరక భూములలో రాగులు, మినుములు, కందులు సాగు చెయ్యమని చెప్పారు. తొలకరి మినికిట్ మినుములు, వరి పంట గట్లపై సాగు చెయ్యటానికి కందులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయి అని వారికి చెప్పడం జరిగింది. అలాగే రాగి విత్తనాలు



50% సబ్సిడీలో రైతు సేవ క్రేంద్రం నందు అందుబాటులో ఉన్నాయి అని చెప్పడం జరిగింది.

అలాగే వరి పంట సాగు చేసే ప్రతి రైతు పంటల బీమా చేయించుకోవాలని చెప్పారు ఎకరానికి 769/- రూ కట్టి పంటల బీమా మీ సేవ నందు చేయించి కోవాలని చెప్పారు .క్రాప్ లోన్ తీసుకొనే రైతులకు



బ్యాంకు వాళ్ళే భీమా చేస్తారు అని చెప్పారు.

కౌలుకి సాగు చేస్తున్న కౌలు రైతులందరూ ఆర్.ఎస్.కె నందు నమోదు చేయించుకుని బిసి ఆర్ సి కార్డు తీసుకోవలసిందిగా చెప్పడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వరి పొలం గట్ల మీద వెయ్యుటకు కందులు విత్తనాలు రైతులకు ఇవ్వడం జరిగింది

ఈ కార్యక్రమంలో ఎఈఓ జగ్గ అప్పారావు , సురేష్ విఏఏ జ్యోతి మరియు గ్రామ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# సింహాచలం రైల్వే స్టేషన్లో ప్రీపెయిడ్ ఆటో స్టాండ్ ప్రారంభం

అక్షర విజేత గోపాలపట్నం:: సింహాచలం రైల్వేస్టేషన్ లో ప్రీ ఫైడ్ ఆటొ స్టాండ్ విశాఖ పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీ, డి.ఆర్.ఎమ్ లలిత్ బోరా చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు,ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ సింహాచలం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో ప్రయాణికుల సౌకర్యార్థము ఫ్రీ ఫైడ్ ఆటో టాక్సీ స్టాండ్ ను వాల్తేర్ డిఆర్ఎం లలిత్ బోరా సహకారంతో ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. ఈ ఫ్రీ ఫైడ్ టాక్సీ లో ప్రయాణం చేసిన ప్రయాణికులు అత్యంత భద్రంగా తమ గమ్యస్థానానికి చేరుకుంటారని, ప్రతి ఫ్రీ



ఫైడ్ ఆటో కి జిపిఆర్ఎస్ అమర్చబడి ఉంటుందని,రైల్వే ప్రయాణికుల పూర్తి భద్రతే ధ్యేయంగా ఈ ఫ్రీ ఫైడ్ ఆటో స్టాండ్ ను ప్రారంభించడం జరిగిందని అన్నారు,మొదటి ప్రయాణీకురాలుతొ ఫ్రీ ఫైడ్ ఆటో ను పోలీస్ కమిషనర్ జెండా ఊపి ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో మేరీ ప్రశాంతి (డిసిపి 2), కే ప్రవీణ్ కుమార్ (ఎడిసిపి ట్రాఫిక్),ఏబి పృధ్వి తేజ (ఏసీపి వెస్ట్) ఎమ్మెస్ ఎన్ మూర్తి(సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, వాల్తేర్), అజయ్ ప్రకాష్ దుబె(డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్, వాల్తేర్), కే సందీప్ (డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ,వాల్తేర్) కే నవీన్ రాజ్ (సీనియర్ డెన్ సౌత్)ఇంకా గోపాలపట్నం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్, ఎస్సై లు అప్పలనాయుడు, సిహెచ్ రామారావు,క్రైం బ్రాంచ్ గోవింద్, స్టేషన్ సిబ్బంది,సింహాచలం రైల్వే స్టేషన్ ఆటో స్టాండ్ డ్రైవర్లు పాల్గొన్నారు.

# పేటలో ఇటీవల మృతి చెందిన శ్రీను కుటుంబాన్ని పరామర్శించిన వైసిపి నేతలు

## -వైసిపి రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు

## -నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులు ఆ పార్టీ శ్రేనులతో కలిసి వైసిపి నేత శ్రీను కుటుంబానికి ఓదార్పు

అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట :

పట్టణంలో ఇటీవల మృతి చెందిన వైస్సార్సీపీ నాయకులు అల్లంక శ్రీను బాధిత కుటుంబాన్ని నియోజకవర్గంలోని వైసిపి నాయకులు బుధవారం పరామర్శించారు.వైసిపి రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు, మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులు ఆ పార్టీ శ్రేనులతో కలిసి పట్టణంలో గల వైసిపి నేత శ్రీను కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులు,వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు లుసీనియర్ నాయకులు ధనిశెట్టి బాబురావు సహా ఆ పార్టీ ప్రతినిధులతో బాధ్యత కుటుంబాన్ని కలిసి ధైర్యంగా ఉండాలని ఓదార్చారు.ఈ కార్యక్రమంలో వైసిపిజిల్లా వైసీపీ అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా,ఉప సర్పంచ్ జగత భవాని శ్రీనివాస్,పట్టణ శాఖ అధ్యక్షులు ధనిశెట్టి మహేష్,సర్పంచ్ చేపల నాగమణి తాతాజీ,ఉప సర్పంచ్ చిక్కాల సూర్య నారాయణ,యర్ర శివరామ్,కొమ్మన వెంకన్న, బూడిద గౌరీ శంకర్,బల్ల సత్తిబాబు,శ్రీపతి ప్రభాకర్,సలీమ్ తదితరులుపాల్గొన్నారు.



# మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని నీ కలసి వినతి పత్రం అందజేసిన : ఓల్డ్ బ్యారెన్ వ్యాపారులు..

అక్షర విజేత చిలకలూరిపేట

స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని నీ బుధవారం నాడు ఓల్డ్ బ్యారెన్ నగర్ వ్యాపారస్థులు కలసి వినతి పత్రం అందజేశారు.ఓల్డ్ బ్యారెన్ నగర్ లో గడిచిన 20 ఏళ్లుగా వ్యాపారం చేసుకుంటున్నామని ఉన్నట్టుండి షాపులు తొలగిస్తామని గత వారం మున్సిపల్ అధికారులు నోటీసులు ఇచ్చి ప్రత్యామాయం చూసుకోక మునుపే ఎటువంటి సమాచారం లేకుండా షాపులు తొలగిస్తామని పోలీసు బందోబస్తు తో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు నేడు ఉదయం షాపులు వద్దకు వచ్చి హడావిడి చేశారని ఆయన దృష్టికి తీసుకొచ్చారు,ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు నీ కలసి షాపుల తొలగింపుకు కొంత సమయం కావాలని విజ్ఞప్తి చేసుకుంటామని వ్యాపారులు చైర్మెన్ దృష్టికి తీసుకొచ్చారు.దీనిపై స్పందించిన మున్సిపల్ చైర్మెన్ షేక్ రఫానీ మీ సమస్యలను మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావ దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యలను సానుకూలంగా పరిష్కరించే విధంగా చొరవ తీసుకుంటానని వారితో అన్నారు.



# చచ్చు బండలవుతున్న విద్యాహక్కు చట్టం.ప్రభుత్వ నూతన విద్యా విధానం నేపథ్యంలో మూత పడుతున్న ప్రభుత్వ తెలుగు మీడియం స్కూళ్లు. ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్ళలో వేలకు వేలు ఫీజులు కట్టలేక చదువుకు అక్షర జ్ఞానానికి దూరమవుతున్న పేద సామాజిక వర్గాలు...

**ఇప్పటికైనా నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సమకాలీన ఆధునిక పోటీ ప్రపంచంలో...**

**ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రతి గ్రామంలో ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం స్కూళ్లు ఏర్పాటు మంజూరు చేయాలి తద్వారా పేద విద్యార్థుల బాలల విద్యా హక్కులను పునరుద్ధరించాలి పునరుజ్జీవింపజేయాలి.**

**ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్, విద్యావేత్త %డ% న్యాయవాది చిలువూరు నాగరాజు మాదిగ డిమాండ్**

అక్షర విజేత చీలుఊరు:
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పేద విద్యార్థుల బాలల విద్యాహక్కు చట్టం నిర్బంధ విద్యా హక్కు చట్టం చచ్చు బండలవుతున్నదని సదరు చట్టం అమలులో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పూర్తిగా విఫలమవుతున్నదని తాత్కారణంగా పేద %బాజ, ూు దీజ% సామాజిక వర్గాలకు చెందిన బాలల విద్యార్థుల విద్యాహక్కు నిర్బంధ విద్యా హక్కు చట్టానికి తీవ్ర విఘాతం ఏర్పడుతున్నదని ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్, విద్యావేత్త %డ% న్యాయవాది చిలువూరు నాగరాజు మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. పేరుకే విద్యాహక్కునిర్బంధ విద్యాహక్కు చట్టం ఉన్నప్పటికీ వాస్తవ పరిస్థితులు అందుకు పూర్తి విరుద్ధంగా ఉన్నాయన్నారు.కొన్ని దశాబ్దాల క్రితం కొన్ని దశాబ్దాల క్రితం విద్యాహక్కు నిర్బంధ విద్యాహక్కు చట్టం రూపొందించి అంబేద్కర్ రాజ్యాంగబద్ధంగా పేద ముఖ్యంగా %బాజ, ూు, దీజ% సామాజిక వర్గాల విద్యార్థుల బాలల హక్కులుగా ప్రాథమిక విద్యా %డ% ఉన్నత విద్యలను ప్రతి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక %డ% ఉన్నత పాఠశాలల్లో తెలుగు మీడియం ద్వారా ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న దృగ్విషయం మనకు విదితమే. ఈ విధాన కొంత మేరకు సఫలీకృతం అయినప్పటికీ సమకాలీన సమాజంలో ఆధునిక ఇంగ్లీష్ మీడియం పోకడలు సమాజంలోని విద్యా విధానం స్వభావాన్ని సమూలంగా మార్చివేస్తుంది అన్నది యదార్థం. ఇంగ్లీష్ మీడియంలో విద్యాభ్యాసం ద్వారా ప్రస్తుత సైంటిఫిక్ %డ% టెక్నలాజికల్ యుగంలో విద్యార్థి భవిష్యత్ ఫరీఢవిల్లితున్నది కూడా. విశ్వ వ్యాపితంగా ఈ నూతన వినూత్న విద్యా ఒరవడి భవిష్యత్లో మరింతగా విరాజిల్లే దృష్టాంతం మన కళ్ళ ముందు స్పష్టంగా సాక్షాత్కారం అవుతున్నది కూడా. మెరుగైన అవకాశాలు అందిపుచ్చుకొనాలంటే ఆంగ్ల మాధ్యమ విద్యా విధానం తప్పా దానికి ప్రత్యామ్నాయం ప్రస్తుతం కను చూపు మేరలో కనిపించడం లేదు. త్వరిత గతిన ఈ విద్యా విధానంలో ప్రైవేట్ ) కార్పొరేట్ స్కూల్స్ ప్రవేశించడం వలన దానికి కమర్షియల్ హంగులు రంగులు అలుముకున్న సామాజిక అవాంఛిత రోగం మాలిన్యం సమాజంలో విద్యా విధానంలో ఏక ధృవ పోకడలకు తార్కాణంగా నిలుస్తున్నది.రాష్ట్రంలో ప్రతి గ్రామంలో నిబంధనల మేరకు ప్రభుత్వం పేద సామాజిక వర్గాలకు ప్రాథమిక పాఠశాలల ద్వారా ప్రాథమిక మరియు ఉన్నత విద్యలను కేవలం తెలుగు మీడియం ద్వారా వారికి రాజ్యాంగ హక్కుగా కొన్ని దశాబ్దాల నుండి అందిస్తున్నది. ఇది కొంతమేరకు సఫలీకృతం అయినప్పటికీ కానీ ప్రస్తుత ఆధునిక సమకాలీన నూతన ఆంగ్ల మీడియంలో నూతన విద్యా విధానం వలన సదరు తెలుగు మీడియం లో నడపబడుతున్న ప్రభుత్వ స్కూళ్ళకు అన్నిటికి మంగళం పాడే విపత్కర పరిస్థితులు దాపురించడం వలన సదరు పేద సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థుల విద్యాహక్కు చట్టానికి బీటలు వారిన దుర్భర పరిస్థితులు ఉత్పన్నం అవడం చాలా బాధాకరం.ప్రతి గ్రామంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యా వ్యవస్థల ధాటికి నిలువలేక దానికి తోడు ప్రభుత్వ నూతన విద్య విధానం పర్యవసానంగా అన్ని తెలుగు మీడియంలో మాత్రమే విద్యను అందిస్తున్న ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల మనుగడ ప్రశ్నార్థకమే ప్రత్యామ్నాయం లేక మూత పడుతున్నవి. పేద విద్యార్థుల భవిష్యత్ అగమ్య గోచరమవుతున్నది. ప్రతిగా ప్రతి గ్రామంలో ఒకటి లేక రెండు మండల కేంద్రాల్లో మరియు పట్టణాల్లో మరియు నగరాల్లో లెక్కకు మించి ప్రైవేట్ కార్పొరేట్ ఇంగ్లీష్ మీడియం స్కూళ్ళలో పోటీ తత్వం వలన వచ్చిన ఉత్తీర్ణత శాతం వలన పిల్లల తల్లిదండ్రుల నుండి ప్రజల నుండి వారికి లభిస్తున్న అమిత ఆదరణ వలన సమకాలీన సమాజంలో వాటి మనుగడను స్థూలంగా చాటుతున్నవి.ఈ నేపథ్యంలో పేద సామాజిక వర్గాలకు చెందిన ఒక సంగతి పేద విద్యార్థి సదరు ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్ళలో విద్యనార్జించడం సాధ్యం అయ్యే పనేనా ? వేలకు వేలు ఫీజులు కట్టే ఆర్థిక స్థోమత వెసులుబాటు వారికి ఉన్నదా అంటే ఖచ్చితంగా లేదు అనే చెప్పాలి. మరి అలాంటి పరిస్థితుల్లో సదరు పేద విద్యార్థులకు విద్య ఆధునిక ఆంగ్ల మాధ్యమంలో విద్యార్జన అందని ద్రాక్షగానే మిగిలి పోవాలా ?వారికి అంబేద్కర్ రాజ్యాంగ కల్పిస్తున్న విద్యా నిర్బంధ విద్యా హక్కు చట్టాల పరమార్థం ఏమవుతున్నది. కనీస బాధ్యత కల్గిన ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సి ఉంది ఈ కోవలో.పేద సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థుల బాలల విద్యాహక్కు నిర్బంధ విద్యా హక్కులను కాపాడాల్సిన గురుతర బాధ్యత ప్రభుత్వం పై ఉన్నది అందుకు చిత్తశుద్ధితో కర్తవ్య నిర్వహణ చేయాల్సిన ఆవశ్యకత ఉన్నది. సదరు పేద వర్గాలను కేవలం తమ ఓటు బ్యాంకు గా నిలుపుకొనుట కొరకే అవలంభిస్తున్న మోసపూరిత వైఖరిని ఇకనైనా విడనాడాలి.66 సదరు సామాజిక వర్గాలకు చెందిన సామాజిక స్పృహ కల్గిన వారు సైతం వారి హక్కులను కాపాడుటకు ఉద్యమించాల్సిన తరుణం కూడా ఇది కాదా? సదరు పేద సామాజిక వర్గాలకు విద్యార్థుల బాలల హక్కులను విద్యాహక్కులను నిర్బంధ విద్యా హక్కులనుపునరుజ్జీవింపజేయుటకు పునరుద్ధరించుటకు ప్రతి గ్రామంలో ఒక్కొక్కటి మరియు అవసరాల మేరకు మండల కేంద్రాలలో, పట్టణాల్లో, నగరాల్లో మరియు జిల్లా కేంద్రాలలో ఆంగ్ల మాధ్యమంలో ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలు



ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. తద్వార సదరు వర్గాల పిల్లలను కనీస రాజ్యాంగ హక్కులు కల్గిన పౌరులుగా తీర్చి దిద్దబడే బృహత్తర సదవకాశాన్ని వారి తల్లిదండ్రులకు కల్పించాల్సిన కనీస బాధ్యత ప్రభుత్వానిదే అని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాం.



## గొంప శివకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సొసైటీ డైరెక్టర్ ఘన సన్మానం

అక్షర విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి :స్థానిక లారీ యూనియన్ ఆఫీసులో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం డైరెక్టర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన వైభోగల సుబ్బారావును గొంప శివ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా భారత చైతన్య యుజన పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ గొంప శివకుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం డైరెక్టర్గా ఏకగ్రీవంగా ఎన్నికైన వైభోగల సుబ్బారావుకు అభినందనలు తెలియజేశారు.ఏ పార్టీలోనైనా కష్టపడి పని చేస్తే పదవులు దానంతట అవే వరిస్తాయని, సుబ్బారావుకు మరిన్ని పదవులు వరించాలని యాదవ సంఘం తరఫున కోరుకున్నాను అన్నారు.అనంతరం సన్మాన గ్రహీత వైభోగం సుబ్బారావు మాట్లాడుతూ ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ నాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను శక్తి వంచన లేకుండా సొసైటీ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే రైతులు సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి అధికారులతో చర్చించి పరిష్కరిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కిలాడి శ్రీను,రేఖ గంగాధర్,కోరాడ శివ,దేవర పోతురాజు,ఈపు అప్పారావు,కంచు పోయిన దుర్గాప్రసాద్,కోన గంగాధర్, సంకర రాజు,ఉగ్గిన బుజ్జి,గొలగాని మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## గోపాలపట్నం లో పది కేజీల గంజాయి స్వాధీనం

అక్షర విజేత గోపాలపట్నం:: గోపాలపట్నం పోలీస్ స్టేషన్లో పరిధి విద్యానగర్ లొ పది కేజీల గంజాయిని ఇద్దరు వ్యక్తులు నుండి గోపాలపట్నం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు, బుధవారం గోపాలపట్నం పోలీస్ స్టేషన్ ఎస్ఐ అప్పలనాయుడు కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు స్టేషన్ సిబ్బంది తొ కలిసి ఆదిత్యా కాలేజీ వెనుక రోడ్డు స్మసానవాటిక దరి విద్యానగర్ లొ తనిఖీలు నిర్వహించగా తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు అశోక్ మరియు ప్రభాకర్ వద్దనున్న రెండు బ్యాగులను తనిఖీ చేయగా అందులో పది కేజీల గంజాయి ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు,వెంటనె వారిని అదుపులోకి తీసుకుని గంజాయి స్వాధీనం చేసుకున్నారు,ఈ ఘటనపై గోపాలపట్నం పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎన్.వి ప్రభాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు, నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కొరకు న్యాయస్థానం లొ హాజరు పరిచినట్లు ఎస్ఐ అప్పలనాయుడు తెలిపారు.





## ఏలేశ్వరంలో జాబ్ మేళా ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యప్రభ

అక్షర విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి : ఏలేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను బుధవారం నిర్వహించారు.ఈ జాబ్ మేళా కి ముఖ్యఅతిథిగా ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మీడియాతో మాట్లాడుతూ ప్రతి నిరుద్యోగ యువత ఈ మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని దాదాపు పది కంపెనీలు పైగా ఈ జాబ్ మేళాలో పాల్గొనడం జరిగిందని,నిరుద్యోగం లేకుండా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆమె అన్నారు.ఈ మేరకు స్కిల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ ఎన్ సత్యవతి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి జాబ్ మేళాకు 10 కంపెనీలు పాల్గొనగా నిరుద్యోగ యువత 241మంది హాజరయ్యారు.80 ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబి, ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,కౌన్సిలర్లు గోపి,మూది నారాయణస్వామి,జ్యోతుల పెదబాబు,కళాశాల ప్రిన్సిపాల్ డా.కె ఎస్ ఎస్ రాజశేఖర్,కర్రోతు బాబ్జి, డి.ఎస్.డి. ఎం. కొండలరావు, స్కిల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ ఎన్ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సో, మరియు సైబర్ నేరాలు మీద అవగాహన సదస్సు




అక్షర విజేత జీలుగుమిల్లి
ఈరోజు గౌరవ ఎస్ పి ఏలూరువారి ఆదేశాల మేరకు పోలవరం డిఎస్పీ ఆధ్వర్యంలో జీలుగుమిల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ సమక్షంలోజీలుగుమిల్లి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల హాస్టల్లో విద్యార్థులకు ఫోక్సో చట్టాల మీద మాదకద్రవ్యాలు నిరోధం మీద సైబర్ నేరాల మీద అవగాహన సదస్సు కల్పించడం జరిగింది



## జమ్మల బండలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం

అక్షర విజేత గుడిబండ
మండల పరిధిలోని జమ్మలబండలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని వైకాపా మండల కన్వీనర్ యంజరేగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి మడకశిర నియోజకవర్గం వైకాపా ఇన్చార్జి ఎస్ఎల్ ఈరలక్కప్ప, జడ్పిటిసి భూతరాజు పాల్గొని బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని గురించి ప్రజలకు తెలియజేశారు ఈ సందర్భంగా ఈరలక్కప్ప ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అకౌంట్లో జమ చేశారు కూటమి ప్రభుత్వం వచ్చాక తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు సభ్యత్వంతీసుకున్నారు ఇంతవరకు చనిపోయిన వారికి కూడా భీమ వర్తించలేదు అలాంటి దరిద్రపు ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు రాబోయే ఎన్నికల్లో గ్రామస్థాయి నుంచి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పార్టీ బలోపేతానికి చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేసి మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడానికి మనమందరం పట్టుదలతో వైఎస్ఆర్సిపి పార్టీని కృషి చేయాలని కోరారు.అనంతరం వైఎస్ఆర్సిపి నూతన కమిటీ ఎన్నిక పంచాయతీ అధ్యక్షుడు పి లింగరాజు, రైతు విభజన అధ్యక్షుడుగా చంద్రశేఖర్, యూత్ అధ్యక్షుడుగా ఏ జగన్నాథ్,మహిళ అధ్యక్షురాలుగా చందన, ప్రధాన కార్యదర్శిగా హెచ్ యశోద, యూత్ ఉపాధ్యక్షుడిగా నిజిలింగప్ప పంచాయతీ ఉపాధ్యక్షుడిగా చంద్రప్పను నియమించారు నూతనంగా ఎన్నికైన వారికి శుభకాంక్షలు తెలియజేసి పార్టీకి తమవంతుగా కష్టపడి పని చేయాలని కోరారుఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాండు, గిరిధర్,ఈరన్న , నటరాజు లింగరాజు,ఓంకార్ ,నాగరాజు ,లక్ష్మణ్ ,ముదిగుబ్బ ఈరన్న, నందీష్ వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నూతనంగా పంచాయతీ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నిక



అక్షర విజేత గుడిబండ
మండల పరిధిలోని జమ్మలబండలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమం అనంతరం మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప , జడ్పిటిసి భూతరాజు,మండల వైకాపా కన్వీనర్ యంజరేగౌడ్ ఆధ్వర్యంలో పంచాయతీ నూతన అధ్యక్షులుగా,ఉపాధ్యక్షులుగాఎన్నిక చేశారు. మండల పంచాయతీ అధ్యక్షుడిగా పి లింగరాజు రైతు విభజన అధ్యక్షుడిగా చంద్రశేఖర్ యూత్ అధ్యక్షులుగా ఏ జగన్నాథ్ మహిళా అధ్యక్షురాలుగా చందన, మహిళ ప్రధాన కార్యదర్శిగా యచ్ యశోద, యూత్ ఉపాధ్యక్షులుగా నిజ లింగప్ప, పంచాయతీ పార్టీ వైస్ ఉపాధ్యక్షులుగా చంద్రప్ప, ప్రధాన కార్యదర్శి కార్యదర్శులు సోషల్ మీడియా కన్వీనర్లు ఎన్నిక నిర్వహించారు అనంతరం వైకాపా ముఖ్య నాయకులు మాట్లాడుతూ నూతన కమిటీ ఎన్నికైన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ వైఎస్ఆర్సిపి పార్టీ ఎదుగుదలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి పార్టీ చేస్తూ బలపేతం చేస్తూ మళ్ళీ రానున్న ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని సూచించారు.నూతన కమిటీ ఎన్నికైన వారు సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కి తమవంతుగా కృషి పట్టుదలతో పార్టీ బలోపేత చేస్తానని ఈ అవకాశాన్ని కల్పించిన మడకశిర నియోజకవర్గ వైకాపా ఇన్చార్జ్ ఈరలక్కప్ప ముఖ్య నాయకులు స్థానిక నాయకులు కార్యకర్తలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు

# కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన హెూంగార్డ్స్ ను శాలువాతో సత్కరించి అభినందించిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి.శ్రీనివాస రావు ఐపీఎస్

అక్షర విజేత పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా పోలీస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డ్స్ ఇటీవల ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ నిర్వహించిన కానిస్టేబుల్ నియామక పరీక్షల్లో విజయం సాధించిన ముగ్గురికి సివిల్ విభాగం లో కానిస్టేబుల్ ఉద్యోగాలను సాధించగా వారిని బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కంచి.శ్రీనివాస రావు,ఐపిఎస్., ప్రత్యేకంగా అభినందించారు.

కానిస్టేబుల్స్ గా నియామకం అయినటువంటి హెూంగార్డ్స్ వారి వివరాలు :

1. హెచ్ జి. నెంబర్: 226
   పేరు : పి నగదర్
   వర్కింగ్ ప్లేస్ : డిప్యూటేషన్ ఫైర్ స్టేషన్ గుంటూరు
2. హెచ్ జి. నెంబర్ : 1281
   పేరు : ఎస్ వెంకటేశ్వర్లు
   వర్కింగ్ ప్లేస్ : పిడుగురాళ్ల పిఎస్
3. హెచ్.జి నెంబర్ : 1342
   పేరు : బి.నాసరయ్య
   వర్కింగ్ ప్లేస్ : వెల్దుర్తి పి ఎస్

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ....

కృషి, పట్టుదల, మరియు ఆత్మవిశ్వాసం ద్వారా ఈ విజయాన్ని సాధించగలిగారని ,హెూంగార్డ్స్ నుండి కానిస్టేబుల్ స్థాయి సాధించడం తమ తోటి వారికి స్ఫూర్తిదాయకమని జిల్లా ఎస్పీ తెలిపారు.

హెూంగార్డ్స్ గా విధులు నిర్వహిస్తూనే చదువు కొనసాగించడం, పరీక్షల కోసం సన్నద్ధం కావడం సులభమైన విషయం కాదని, అయినా కూడా వారు చూపిన ఆత్మవిశ్వాసం, పట్టుదల యువతకు మార్గదర్శకంగా నిలుస్తుంది అని తెలిపారు.

ఉద్యోగంలోకి వచ్చిన తర్వాత కూడా అదే ఆదర్శాన్ని కొనసాగిస్తూ, నియమ నిబద్ధతలతో ప్రజలకు సేవ చేయాలని తెలిపారు.

అదే విధంగా నేటి పోలీస్ వ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానం కూడా చాలా కీలకం కావడంతో, అందులో నైపుణ్యం పెంచుకోవాలి అని తెలిపారు.



ఇతర హెూంగార్డ్స్ కూడా వారి లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకొని, నిరంతరంగా శ్రమించి విజయాన్ని సాధించాలని తెలిపారు.

ఉద్యోగాలు సాధించిన ముగ్గురు అభ్యర్థులు, తమకు కానిస్టేబుల్ ఉద్యోగాలు రావడంలో సహాయపడిన జిల్లా ఎస్పీ కి,హెూమ్ గార్డ్ ఆర్ ఐ ఎస్ కృష్ణ కి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు హెూమ్ గార్డ్ ఆర్ ఐ ఎస్ కృష్ణ పాల్గొన్నారు.

# పెట్రోలియం ఉత్పత్తులు, ఎల్ పి జి, సహజ వాయువు సురక్షితమైన రోడ్డు రవాణాకు మార్గదర్శకాలు - సురక్షిత రవాణాకు కీలక చర్యలు



అక్షర విజేత పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా పోలీస్ శాఖ ఆదేశాల మేరకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ ఆదేశాల ప్రకారం, పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీ కంచి శ్రీనివాసరావు ఐపీఎస్ ఆధ్వర్యంలో జులై 62025న జిల్లా పోలీస్ కార్యాలయ కార్యాలయ ఆవరణలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వ్యాప్తంగా ఉన్న పెట్రోల్ బంకు యజమానులు, గ్యాస్ డీలర్లు సమావేశమయ్యారు. పెట్రోలియం ఉత్పత్తులు (%నూణ, ూా+%, సహజ వాయువు) రోడ్డు ద్వారా సురక్షితంగా రవాణా చేయడానికి తీసుకోవలసిన చర్యలు, మార్గదర్శకాలు తెలియజేయడం జరిగింది.

**ఎస్పీ ముఖ్య సూచనలు:**

పెట్రోలియం ఉత్పత్తుల రవాణా కి సంబంధించిన చట్టబద్ధ నియమాలను కచ్చితంగా పాటించవలెను.

సంస్థలు ఎక్కువ దూరాలకు పెద్దమొత్తంలో రవాణాను తగ్గించాలిబీ ప్రత్యామ్నాయ రవాణా మార్గాలు పరిశీలించాలి.

అత్యంత రద్దీ ప్రాంతాలు దాటేటప్పుడు ప్రజా భద్రతను పరిగణనలోకి తీసుకోవాలి.

ఎక్కువ దూరాల రవాణా సమయంలో డ్రైవర్ తో పాటు ప్రత్యామ్నాయ డ్రైవర్ ను కూడా ఏర్పాటు చేయాలి.

డ్రైవర్ల వైద్య ఫిట్నెస్ పత్రాలను ప్రయాణం ప్రారంభించే ముందు తటస్థంగా పరీక్షించాలి.

లోడ్ అన్ లోడ్ సమయంలో ట్రక్ డ్రైవర్లకు కనీస నిరీక్షణ సమయం కల్పించాలని సంస్థలు చర్యలు తీసుకోవాలి, తద్వారా అలసట తగ్గుతుంది.

పల్నాడు జిల్లాలో మొత్తం 35 బ్లాక్ స్పాట్లను గుర్తించినట్లు, ఆ ప్రదేశాల్లో సురక్షిత చర్యలను అమలు చేయాలి.

పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీల దగ్గర రోడ్డు ప్రమాదాలు, మత్తు పదార్థాలు విషయంలో అవగాహన కల్పించేందుకు గట్టిగా బోర్డ్స్ ఏర్పాటు చేయాలి. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా, వారికి ప్రమాదాల గురించి స్పష్టమైన అవగాహన కల్పించాలి.

పల్నాడు జిల్లా పోలీస్ శాఖ ఈ మార్గదర్శకాలు సక్రమంగా అమలు చేయించడానికి అన్ని అవకాశాలు వినియోగిస్తుంది. ప్రజా భద్రత, ప్రమాద నిరోధక చర్యలు పాటించడంలో పాల్గొనమని కోరుకుంటున్నాం.

సురక్షిత రోడ్డు రవాణా – సమాజ హితం

ఈ కార్యక్రమంలో బిపిసి, ఐ ఒ సి ఎల్ లీగల్ మెట్రాలజీ విభాగాల అధికారి, గ్యాస్ ఏజెన్సీ డీలర్లు,



పెట్రోల్ బంకుల డీలర్లు తదితర అధికారులు పాల్గొన్నారు. వారి సందేహాలు నివృత్తి చేయడంలో కూడా ప్రత్యేక దృష్టి పెట్టబడింది.

అనంతరం ఈ కార్యక్రమం కొరకు బి పి సి ఐ ఒ సి ఎల్ ఎల్లీగల్ మెట్రాలజీ డిపార్ట్మెంట్ తరఫున హాజరు అయినటువంటి అధికారులు గ్యాస్ ఏజెన్సీ డీలర్లు మరియు పెట్రోల్ బంకు డీలర్లు అడిగిన సందేహాలను నివృత్తి చేసినారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అడ్మిన్ ఎస్పీ జె వి సంతోష్ మహిళా పోలీస్ స్టేషన్/నరసరావుపేట సబ్ డివిజన్ ఇంచార్జ్ డిఎస్పి ఎం.వెంకట రమణ ట్రాఫిక్ సిఐ సి హెచ్ లోకనాథం , బి పి సి పల్నాడు జిల్లా సేల్స్ ఆఫీసర్ చంద్రకాంత్ నాయక్ , ఐఓ సి ఎల్ పల్నాడు జిల్లా సేల్స్ ఆఫీసర్ సాయి ప్రకాష్ , ఏ ఎంవిఐ ఎం ఎం. ఎల్ . వంశీకృష్ణ , లీగల్ మెట్రాలజీ డిపార్ట్మెంట్ అల్లూరయ్య మరియు పోలీసు వారు హాజరు అయినారు.

# దళిత మాదిగ కుటుంబాలు నివసిస్తున్న జీడిగుడ్ల గ్రామంలో త్రాగడానికి నీరు లేక చాలా ఇబ్బందులు

అక్షరవిజేత, రామకుప్పం:

మండల పరిధిలోని చెల్లిగానిపల్లి గ్రామ పంచాయతీకి చెందిన జీడిగుట్ల గ్రామంలో సుమారు దళిత మాదిగ కులానికి చెందిన ఏడు కుటుంబాలు నివసిస్తున్నాయి సుమారు మూడు నెలల నుండి త్రాగడానికి నీరు లేక చాలా ఇబ్బందులు సుమారు 20 సంవత్సరాలు మునుపు నీటి నిల్వ ఓవర్ ట్యాంకును వీకోట మండలం కు సంబంధించిన స్థలంలో నిర్మించినారు. కానీ రామకుప్పం మండలం బైపా రెడ్లపల్లి గ్రామ పంచాయతీ కి సంబంధించిన స్థలంలో వీకోట మండలం కు సంబంధించిన కొంగాటం పంచాయతీ వారు బోరు వేశారు కానీ అప్పుడు ఉన్న అధికారులు మరియు నాయకులు ఆ నీటిని ఇరువర్గాలు ఉపయోగించుకోవచ్చునని అప్పుడే చెప్పడం జరిగింది. కానీ ఓవర్ ట్యాంక్ ఉన్న స్థలంలో మామిడికాయల మండిల నిర్మాణం కోసం అక్కడున్న నీటి నిల్వ ట్యాంకును తొలగించారు అప్పటినుండి మాకు త్రాగడానికి నీరు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. ఈ విషయం మీద చలిగానిపల్లి పంచాయతీ సెక్రెటరీ గారికి విషయం చెప్పడంతో పంచాయతీ సెక్రెటరీ స్పందించి అక్కడి నుండి పైప్లైన్ కలెక్షన్ తీసుకోండి అని చెప్పడంతో మేము అక్కడి నుండి కలెక్షన్ ఇవ్వడానికి వెళితే వి. కోట మండలానికి సంబంధించిన కొంతమంది వ్యక్తులు మీకు నీళ్లు వదలమని మీ వల్ల ఏమైతే అది చేసుకుండి అని మాపై దౌర్జన్యం చేశారు. ఈ విషయంపై సివిల్ రైట్స్ డే జరిపిన రోజు ఎమ్మార్వో అదేవిధంగా ఎంపీడీవో కి జననాయకుడు అర్జీ సమర్పించడం జరిగింది. కానీ ఇప్పటి వరకు మాకు ఎలాంటి స్పందన రాలేదు. రామకుప్పం ఎంపీడీవో కార్యాలయంలో సూపర్డెంట్ కి అర్జీ ఇవ్వడం జరిగింది. ఈ విషయంపై అధికారులు వెంటనే స్పందించకపోతే ఎమ్మార్పీఎస్ నాయకులు మరియు



గ్రామస్తులు కలిసి సీఎం దృష్టికి తీసుకెళ్తామని కుప్పం నియోజకవర్గ కో ఇన్చార్జ్ పి వెంకటేష్ మాదిగ, రామకుప్పం ఇంచార్జ్ గోవిందప్ప మాదిగ, మాజీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాఘవంద్ర మాదిగ, వెంకటేష్ మాదిగ, రమేష్ మాదిగ తెలియజేశారు.

# 50 వేల రూపాయల హెూంగార్డుకు ఆర్థిక సహాయం



అక్షర విజేత చిలకలూరిపేట

చిలకలూరిపేట పట్టణ పోలీసులు, నరసింహారావు అర్బన్ సీఐ రమేష్ మాస్టర్ చేతుల మీదుగా, రోడ్డు ప్రమాదంలో గాయపడిన హెూంగార్డు శ్రీనివాసరావుకు రూ. 50,000 చెక్కును అందించారు. దాదాపు నెల రోజుల క్రితం శ్రీనివాసరావు విధి నిర్వహణలో భాగంగా రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న సి.ఆర్. క్లబ్, శ్రీనివాసరావు చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చింది.ఈ ఆర్థిక సహాయాన్ని సి.ఆర్. క్లబ్ తరపున అందజేస్తున్నట్లుగా పోలీసులు తెలిపారు.

# జననాయకుడు ద్వారా తాగునీటి సమస్యకు పరిష్కారం.



అక్షరవిజేత,రామకుప్పం :

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గంలో ప్రతిష్టంగా చేపట్టిన ప్రజానాయకుడు కార్యక్రమంలో తమ గ్రామంలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలని పెట్టుకున్న అర్జీ సత్ఫలితాలు ఇచ్చింది. రామకుప్పంమండల పరిధిలోని 89 పెద్దూరు పంచాయతీ కేంద్రంలో గత కొంతకాలంగా గ్రామంలోని ప్రజలకు త్రాగునీటి కోసం అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ వచ్చేవారు ప్రజానాయకుడు కార్యక్రమంలో గ్రామస్తులు మరియు స్థానిక తెదేపా నేతలు సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కడ నిధులతో పెద్దూరు గ్రామానికి నూతన బోరు మరియు మోటార్ పంప్ సెట్ లను మంజూరు చేశారు, బుధవారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి గ్రామంలో పర్యటించినప్పుడు గ్రామస్తులు త్రాగునీటి బోరుకు విద్యుత్ సౌకర్యం కల్పించడం ఆలస్యం అవుతుందని తెలపగా వెంటనే ఆయన కుప్పం రెస్కో అధికారులతో మాట్లాడి రెండు రోజుల్లో విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అడిగిన వెంటనే స్పందించి తాగునీటి సమస్య తీర్చినందుకు గ్రామ ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మరియు తెదేపా ముఖ్య నేతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు కామరాజు నాయక్, జిల్లా బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి మనోహర్, యూనిట్ ఇంచార్జ్ గజేంద్ర ,ముఖ్య నేతలు నందా రెడ్డి, లోకేష్, రాజేంద్ర, వేణు, బాబు,రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రమణమ్మకు పార్థివదేహానికి నివాళులర్పించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్- లలితమ్మ , సోమేపల్లి వెంకటసుబ్బయ్య , సోమేపల్లివాసు





అక్షర విజేత రాగన్నపాలెం

చిలకలూరిపేట పట్టణం రాగన్నపాలెం వాస్తవ్యులు కొలిశెట్టి సుబ్రహ్మణ్యం తల్లి రమణమ్మ స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకొని వారి స్వగృహం వద్ద ఉన్న వారి పార్థివదేహానికి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్–లలితమ్మ , సోమేపల్లి వెంకటసుబ్బయ్య , సోమేపల్లి వాసు .లి ఈ కార్యక్రమంలో వారి వెంట గేరా లింకన్ , ఏవీఎం సుభాని , బైరా వెంకటకోటి సాతులూరి కోటి ఇమ్మడి జానకి పతి , షేక్ అబ్దుల్లా , పమిడి శ్రీనివాస్ ,నార్నె హనుమంతరావు , కొండెబోయిన ఆంజనేయులు గారు, జాలాది సుబ్బారావు ,గడిపూడి దశరథ రామయ్య గ్రంధి ఆంజనేయులు , దార్ల ఏలియా , చుక్కా డేవిడ్ , నిడమానూరి హనుమంతరావు , జంజనం వెంకటరావుగారు, నరేంద్ర రెడ్డి కళ్యాణ్ ఎం.కె , ప్రత్తిపాటి విజయ్ , పోతవరం మస్తాన్ , లింగాల విజయ్ యాదవ్ , అఖిల్ , వేణు లి పాల్గొని నివాళులర్పించారు.

## జివిఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యునిగా ఎన్నికైన దాడి రమేష్



అక్షర విజేత గోపాలపట్నం:: గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ సభ్యునిగా 89 వ వార్డు కార్పొరేటర్ దాడి వెంకట రమేష్ 57 ఓట్లతొ గెలుపొందారు,ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నా ఈ గెలుపునకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు,అలాగె మేయర్ పీలా శ్రీనివాసరావు ను కలసి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# టీడీపీ కరీముల్లా ను మర్యాద పూర్వకంగా కలసిన : ఓల్డ్ బ్యారెన్ వ్యాపారులు..

## ఎమ్మెల్యే ప్రత్తిపాటి దృష్టికి తమ సమస్యలు తీసుకెళ్లాలని విన్నపం..

అక్షర విజేత చిలకలూరిపేట

స్థానిక ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మెన్ షేక్ టీడీపీ కరీముల్లా ను ఓల్డ్ బ్యారెన్ నగర్ వ్యాపారస్థులు మర్యాద పూర్వకంగా కలసి మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆశీస్సులతో చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గా నియమితులైన షేక్ టీడీపీ కరీముల్లా ను

ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము ఓల్డ్ బ్యారెన్ నగర్ లో గడిచిన 20 ఏళ్లుగా వ్యాపారం చేసుకుంటున్నామని వారి సమస్యలు విన్నవించుకొని మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకెళ్లి మా సమస్యలను సానుకూలంగా పరిష్కరించే విధంగా చొరవ తీసుకోవాలని వారు కోరారు. దీనిపై మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరీముల్లా మాట్లాడుతూ బ్యారెన్ నగర్ ఆవిర్భావం కావచ్చు ,బ్యారెన్ నగర్ వ్యాపారస్థులకు వ్యాపారం చేసుకునేందుకు తక్కువ వడ్డీతో బ్యాంక్ ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేయంచిన , బ్యారెన్ నగర్ లో మౌలిక సదుపాయాలు కల్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయంలోనే జరిగిందన్నది మాతో పాటుగా పుర ప్రజలకు పుర ప్రముఖుల అందరికీ విదితమేనని.మరి ముఖ్యంగా మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారు రెండున్నర ఏళ్లుగా బ్యారెన్ నగర్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారో.అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు కూడా పెద్ద మనస్సుతో ఏ విధంగా అందుకున్నారో మీతో పాటుగా పుర ప్రజలకు తెలుసు. తప్పకుండా మీ సమస్యను మాజీ మంత్రివర్యులు స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారి దృష్టికి తీసుకువెళ్తామని హరి భరోసా ఇచ్చారు.చైర్మెన్ నీ కలసిన వారిలో లెజెండ్ సుభాని, జే కృపారావు, అబ్దుల్ కలాం,పోతవరం సుభాని.షేక్ షమర్, నూరుద్దీన్. అబ్దుల్ ఉస్మాన్.ఎస్ కిషోర్.బి.దాసు.తదితరులు ఉన్నారు



# చంద్ర బాబు షూరిటీలో మోసం గ్యారంటీ


## -మాజీ ఎమ్మెల్యే పాయకరావుపేట నియోజకవర్గం సమన్వయకర్త కంబాల జోగులు ఎద్దేవా



అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట :
చంద్రబాబు ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల షూరిటీలో మోసం గ్యారెంటీ అని మాజీ ఎమ్మెల్యే పాయకరావుపేట నియోజకవర్గం సమన్వయకర్త కంబాల జోగులు అన్నారు.
రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మసాహెబ్ పేట గ్రామంలో మండల వైసిపి అధ్యక్షులు గెడ్డమూరి శ్రీనివాసరావు అధ్యక్షతన బుధవారం రాత్రి జరిగిన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గం సమన్వయకర్త కంబాల జోగులు మాట్లాడుతూ ఏడాదిన్నర కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి కానరాలేదన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాల పేరుతో ఆంధ్ర రాష్ట్ర ప్రజలను వంచనకు గురి చేస్తున్నారన్నారు. చంద్రబాబుకు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ప్రజలను మోసం చేయడం గ్యారెంటీ అని వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ కంబాల జోగులు అన్నారు.
ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర వైఎస్ఆర్సిపి కార్యదర్శి చిక్కాల రామరావు తన ప్రసంగంలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబు డాక్టరేట్ పొందారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లంక సూర్యనారాయణ, ఎంపీపీ ఇసరపు పార్వతి తాతారావు, సీనియర్ నాయకులు దనిశెట్టీ బాబూరావు, జిల్లా వైసిపి అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా, ఉప సర్పంచ్ జగత భవాని శ్రీనివాస్, ఏపీ వైసిపి మహిళా విభాగం కార్యదర్శి సుందరీ లత, ఏపీ మత్స్యకార అభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్ చోడి పిల్లి శ్రీనివాస్, పట్టణ శాఖ అధ్యక్షులు ధనిశెట్టి మహేష్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ దేవ వరపు రాజేష్ కన్నా, సర్పంచ్ లు పన్నీరు పాపారావు, కొడా కోటేశ్వరరావు, పడాల సోమన్నదొర, సఖిలేటి రాము, గెడ్డ మూరి నీలవేణి, వంగలపూడి సరస్వతి రామారావు, చేపల నాగమణి తాతాజీ,ఆ పార్టీ ఎంపీటీసీలు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# వివాద రహితుడు"సూరంపూడి'

## భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల బాబ్జి




అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: వివాదాలు లేని పాత్రికేయుడు, రాజకీయాలకు అతీతంగా అందరి అభివృద్ధి కాంక్షించే సంపూర్ణ వ్యక్తిత్వం గల మనిషి సూరంపూడి వెంకటరమణ అని తాడేపల్లిగూడెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి )అన్నారు,
దివంగత పాత్రికేయుడు, రంగస్థల కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షుడు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వెంకటరమణ సంస్మరణ సభలో ఆయన ముఖ్య వక్త గా పాల్గొన్నారు, వెంకటరమణ మాష్టారు తో ఒక అరగంట మాట్లాడితే జీవితం గురించి ఎన్నో విషయాలు తెలుసుకోవచ్చని, ఆయన అకాల మృతి కళాకారులకు, ఆయన శ్రేయోభిలాషులకు తీరని లోటు అని, ప్రతి సంవత్సరం వెంకటరమణ మాష్టారు ని గుర్తు చేసుకునేలా ఒక కార్యక్రమాన్ని కుటుంబసభ్యులు నిర్వహించాలని దానికి సంపూర్ణ సహాయ, సహకారాలు అందిస్తానని బాబ్జి అన్నారు. సంస్మరణ సభకు విచ్చేసిన అందరూ ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించారు,
కార్యక్రమం లో బి వి ఆర్ కళా కేంద్రం అధ్యక్షులు బుద్దాల వెంకట రామారావు, ఆంధ్రప్రదేశ్ టైలర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు ఆకాశం స్వామి, పట్టణ టీడీపీ అధ్యక్షులు పట్నాల రాంపండు, త్యాగరాయ గానసభ అధ్యక్షులు బాపయ్య శర్మ, రంగస్థల కళాకారుల సంఘం అధ్యక్షులు షేక్ నాగూర్,దివ్యంగ సంఘటన్ అధ్యక్షులు నందూరి రమేష్,ప్రముఖ వైద్యులు నార్ని భవాజీ,వీరన్న మాస్టారు, హరికదా భాగవతారిణి శారద, రమణ కుమారుడు పవన్ సంతోష్,కుమార్తెలు శ్రీ వల్లి, మీనా గాయత్రి, బంధువులు,సహచర పాత్రికేయ మిత్రులు తేతలి గంగాధర రెడ్డి, పైలు శ్రీనివాసరావు, సహచర ఉపాధ్యాయులు, సహచర కళా కారులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాలక్ష్మమ్మ అమ్మవారు చతుర్ధ వార్షికోత్సవ వేడుకలు



కావలి, తికొండాపురం మండలం
కు%శీ%కువారిపాలెం గ్రామంలో వెలసియున్న శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవారి ఆలయ చతుర్ధ వార్షికోత్సవ పూజా కార్యక్రమంలు ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ఈ పూజలు కన్నుల పండుగగా నిర్వహించారు. భక్తులు భారీగా హాజరై అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు.ఉభయ దాతలు గా కాసుల రామ్మోహన్ రావు దంపతులు పాల్గొని ఉత్సవాలకు అవసరమైన ఏర్పాట్లను సమకూర్చారు.వారి సౌజన్యంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# మోపాడు రైతుల మోముల్లో ఆనంద చిద్విలాసం

## - ఎమ్మెల్యే ఐన్నార్ కార్య సాధనకు ప్రతిబింబం







కందుకూరు,
రైతు క్షేమమే.. రాష్ట్ర క్షేమమని యేతెంచి, నియోజకవర్గంలోని మోపాడు గ్రామంలో నాలుగున్నర లక్షల వ్యయంతో., మోపాడు చెరువు క్రింద శీఘ్రముగా పంట కాలువను త్రవ్వించి, రెండు వందల మంది రైతులు బంగారు పంటలు పండించడానికి శ్రీకారం చుట్టిన, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కార్యా సాధనను, రైతుల సంక్షేమం పట్ల ఆయనకున్న నిబద్ధతను మోపాడు రైతు తనదైన శైలిలో ఎమ్మెల్యే ఇంటూరి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై ప్రశంసల వర్షం కురిపించారు.గత ఐదేళ్లలో పంట కాలువలు త్రవ్వించిన దాఖలాలు లేవని, రైతు పక్షపాతి అయినటువంటి ఎమ్మెల్యే ఇంటూరి, మోపాడు చెరువు కింద పంట కాలువలు త్రవ్వించి, మోపాడు గ్రామ రైతులకు వెన్నుదన్నుగా నిలిచారని, రైతాంగం ప్రశంసిస్తుంది. ఎమ్మెల్యే ఇంటూరి పాలనను కొనియాడుతుంది..

# ఎల్ వి ప్రసాద్ ఐ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

గుడ్లూరు , మండలంలోని అడవిరాజుపాలెం గ్రామంలో ఎల్ వి ప్రసాద్ ఐ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 63 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. వారిలో 20 మందికి శస్త్ర చికిత్సలు చేయాలని, 17 మందికి కళ్లద్దాలు అవసరమని సూచించారు . ఈ కార్యక్రమంలో వైద్య అధికారి జాషువా, ఫీల్డ్ అసిస్టెంట్లు సుధీర్, ముస్తాక్, గ్రామ టిడిపి నాయకులు బొజ్జ వేణు, సుబ్బారావు, ఆలూరు రాజుపాలెం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు





# కరేడు,మర్రిచెట్టు సంఘంలో తల్లిపాలు వారోత్సవాలు

### తల్లిపాలుబిడ్డ హక్కు-తొలి టికా

### సి డి పి ఓ.మాధవిలత, సూపర్వైజర్. ఎమ్. నాగలక్ష్మి

ఉలవపాడు, , ఆగస్టు :-06
ఉలవపాడు మండలం లోని కరేడు పంచాయతీ లొ గల మర్రి చెట్టు సంఘం కరేడు 1,2,3. అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ ఆదేశాల మేరకు తల్లిపాలు వారోత్సవాలు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా గర్భవతులకు, బాలింతలకు. తల్లిపాలు గురించి వివరించారు. తల్లిపాలుకు మద్దతునిచ్చే స్థిరమైన స్థిరమైన వ్యవస్థలను ఏర్పాటు చేసి తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహానికి ప్రాధాన్యత ఇద్దం అన్న నినాదంతో ప్రతి తల్లి కచ్చితంగా బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలి. తల్లిపాలు బిడ్డ హక్కు తొలి టీకా జీవితానికి కవచం ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎం.నాగలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశ లు, పాల్గొన్నారు.

# రైలు క్రింద పడి గుర్తు తెలియన వ్యక్తి మృతి



కావలి,
కావలి రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో ముసునూరు వద్ద నిర్మాణంలో ఉన్న అండర్ బ్రిడ్జికి సమీపంలో మూడో లైన్ లో %ఎఎ అశీ 221/౩27-౩%26 పోస్టుల మధ్య గుర్తుతెలియని సుమారు 65 -70 సంవత్సరముల వయసు కలిగిన మగ వ్యక్తి రైలు కిందపడి మరణించడం జరిగింది సదరు వ్యక్తి గోధుమ రంగు నిండు చేతులు చొక్కా మరియు గ్రీన్ కలర్ లుంగి పై పసుపు పూల డిజైన్ కలిగిన లుంగీ ధరించి ఉన్నాడు, సదర వ్యక్తి వద్ద చేతి కర్ర,మరియు బూడిద రంగు టవల్ పై తెలుపు రంగు గీతలు కలిగిన టవల్ కలదు,మరియు బ్రౌన్ కలర్ వాఖరు కంపెనీ చెప్పులు కలవు, సదరు వ్యక్తి ఆచూకీ తెలిసినవారు కావలి రైల్వే పోలీసులను సంప్రదించగలరు. కేసు ను కావలి జి ఆర్ పి ఎస్ ఐ కే వెంకట్రావు గారు దర్యాప్తు చేస్తున్నారు. %ూష్ట్ర అశీ 9440627648

# ఆత్మీయ అభిమాన జననేత గెడ్డం బుజ్జి త్వరగా కొల్కొని ఆరోగ్యంగా ఉండాలని..

## అరట్లకోట దేవాలయంలో జన సైనికుల ప్రత్యేక పూజలు



అక్షర విజేత నక్కపల్లి,పాయకరావుపేట :
గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో విశాఖ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆత్మీయ అభిమాన జననేత, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి త్వరగా కోల్కొని ఆరోగ్యంగా ఉండాలని మండలంలోని అరట్లకోట జనసైనికులు కోరుతున్నారు.ఈ మేరకు ఆ గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మల గణేష్ ఆధ్వర్యంలో గెడ్డం బుజ్జి అభిమాన సేన బుధవారం ఆ గ్రామంలో గల దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మల గణేష్ మాట్లాడుతూ ప్రజా నేత,ప్రజల కోసం పుట్టిన నాయకులు బుజ్జి ఆరోగ్యంగా ఉండాలన్న ఆకాంక్షను ఆయన వ్యక్తం చేశారు.ఆయన సాయం చేయని ఊరు అంటూ లేదన్నారు.అభిమాన నేత బుజ్జి సాయం పొందని ప్రాంతం లేదని గుర్తు చేసుకున్నారు.ఈ ప్రాంతంలో ఎక్కడ గుడులు,బడులు,రోడ్లు సహా ఆస్పత్రులు నిర్మించినా జననేత బుజ్జి సహాయం ఉండి తీరాల్సిందేనన్నారు.క్రీడాకారులను ప్రోత్సహించడంతో పాటు విద్యార్థులకు ఆర్థిక సాయం చేశారన్నారు.రాష్ట్రంలో రాష్ట్ర జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మాదిరిగా ఉమ్మడి విశాఖ జిల్లాలో గెడ్డం బుజ్జి తమ సొంత నిధులతో ప్రజలకు సేవ చేస్తున్నారన్నారు.ఎమ్మెల్యే,ఎంపీ కాకపోయినా తన సొంత నిధులతో నియోజకవర్గ ప్రజలకు అపార సేవలు అందిస్తున్నారన్నారు.అలాంటి ప్రజా నేత బుజ్జి త్వరగా కోల్కొని ఆరోగ్యంగా ఇంటికి రావాలని రాజకీయాలకతీతంగా తామంతా ఆ దేవుని కోరిక ప్రార్థించినట్లు జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మల గణేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, గర్లంక నానాజీ,తూము దొరబాబు,తుమ్మల నానాజీ, నడిగట్ల వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు హక్కు తొలి టీకా...

## -సూపర్వైజర్ నాగలక్ష్మి

ఉలవపాడు, తల్లిపాలు బిడ్డకు హక్కు తొలి టీకా అని సూపర్వైజర్ నాగలక్ష్మి తెలిపారు. మండలంలోని కరేడు పంచాయతీ మర్రిచెట్టు సంఘం ఒకటి రెండు మూడు అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ నాగలక్ష్మి మాట్లాడుతూ తల్లిపాల ఆవశ్యకతను వివరించారు ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.గుడ్లూరు మండలంలోని ఏలూరుపాడు పంచాయతీలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను జరపడం జరిగింది. ఉలవపాడు ప్రాజెక్ట్ సిడిపిఓ మాధవి లత ఆదేశాల మేరకు ఈ వారోత్సవాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కామేశ్వరి మాట్లాడుతూ తల్లి యొక్క పాలను పుట్టిన గంటలో బిడ్డకు తాపడం వలన వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని. బిడ్డకి పోషకాహారం అందుతుందని. బ్రెయిన్ డెవలప్ అవుతుందని.అలాగే బిడ్డకు అరుగుదల మెరుగ్గా ఉంటుందని అలర్జీల నుంచి బిడ్డను కాపాడుకోవచ్చని. అంతేకాకుండా పాలన ఇచ్చిన తల్లికి కూడా మానసికంగా శారీరకంగా ఆరోగ్యపరంగా బాగుంటుందని ఆరోగ్య భవితకు పునాది తల్లిపాలని. ఆర్థికంగా రక్షణ కల్పిస్తాయని. పుట్టిన బిడ్డకు తల్లిపాలు రక్షణ కవచంగా పనిచేస్తాయని. తల్లి కూడా బిడ్డకు పాలు ఇవ్వడం వలన ప్రసవం నుండి త్వరగా కోలుకోవచ్చని.. భయంకరమైన క్యాన్సర్ డయాబెటిస్ లాంటి వ్యాధులు రాకుండా కాపాడతాయని. .అక్కడికి వచ్చిన బాలింతలకు తల్లులకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ప్రత్యేకతను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కామేశ్వరి. అంగన్వాడి కార్యకర్తలు పి .తిరుపతమ్మ . టీ .మాల కొండమ్మ . బి ప్రసన్న.ఆయా పి .మాధవి. ఆశా వర్కర్. టీ .మౌనిక. ఏ.ఎన్.ఎం. యం .అనిత. ఎం .ఎల్ .హెచ్ .పి. జి .పవన్ కుమార్. తల్లులు. పిల్లలు.తదితరులుపాల్గొన్నారు



# ఎమ్మెల్యే ఆత్మీయ పలకరింపు ఆనందంతో గ్రామస్తులు







ఝరాసంగం)
ఝరాసంగం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు రాయికోటి బల్ రాజ్ తండ్రి రాయికోటి సంగన్న సీనియర్ వార్డు సభ్యులు సోమవారం మృతి చెందారు. అ రోజు హైదరాబాద్ లో పార్టీ కార్యక్రమం లో బిజీగా ఉన్న జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు బుధవారం సంగన్న ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ఓదార్చారు..ఈ సందర్భంగా శాసనసభ్యులు మాణిక్ రావు తన చిన్ననాటి జ్ఞాపకాలను వారితో గడిపిన క్షణాలను గుర్తు చేసుకొని సుమారు రెండు గంటల పాటు కూర్చొని తన సొంత గ్రామం లో ప్రతి ఒక్కరి గురుంచి పేరు పెట్టి ఆత్మీయ పలకరింపుతో అందరిని ఫుల్ ఖుసి చేశారు.సంగన్న తో కలసి ఉన్న సమయం లో వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ కుటుంబానికి మనోధైర్యాన్ని కలిగించారు. వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజీ అధ్యక్షులు సంగమేశ్వర్ పాటిల్ మాజీ ఎంపిటిసి సంతోష్ పాటిల్ పట్టణ అధ్యక్షులు ఏజాజ్ బాబా నాయకులు నగేష్ సజ్జన్ నాగన్న పాటిల్ గాళ్ళప్ప పటేల్, విలాస్ సామెల్, కొల్లూర్ నర్సాపూర్ మాజీ సర్పంచ్ లు బస్వరాజ్ పాటిల్, శ్రీనివాస్ రెడ్డి,గ్రామ నాయకులు బల్ రాజ్, సంగమేష్, నర్సిములు చిన్న తదితరులు ఉన్నారు.

# తల్లిపాలే బిడ్డకు అమృతాహారం

## -జిల్లా వ్యాప్తంగా ఈ నెల 7వరకు తల్లిపాల వారోత్సవాలు



రాయికోడ్)
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని చెర్ల రాయిపల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను అంగన్వాడీ కేంద్రంలో బాలింతలు,గర్భిణీ స్త్రీలతో ఘనంగా నిర్వహించడం జరిగింది.అంగన్వాడీ టీచర్ సమాధాన వారికి తల్లి పాల ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు.తల్లిపాలు అమృతం వంటివని,బిడ్డపుట్టిన అరగంటలోపు బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని,మొదటి 6నెలలు ఎటువంటి డబ్బా పాలు పట్టించకుండా తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని అన్నారు.తల్లిపాలలో అన్ని పోషక పదార్థాలు సమపాళ్ళలో ఉంటాయని వ్యాధి నిరోధక శక్తిని పెంపోందిస్తాయనిఅవి మెదడు ఎదుగుదలకు,జ్ఞాపక శక్తిని పెంచడానికి తోడ్పడుతాయని, తల్లికి బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా రక్షణ పొందే అవకాశం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్ వెన్నెల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, ఆశ కార్యకర్త పరిశోధన, విఓఏ రుక్మిణి అంగన్వాడీ ఆయా ఈశ్వరమ్మ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేటలో ఆచార్య జయశంకర్ జయంతి చిత్రపటానికి పూలమాలలు

జోగిపేట)
మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డిబి నాగభూషణం బుధవారం జోగిపేటలో ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సిద్ధాంత ఆచార్య జయశంకర్ జయంతి పురస్కరించుకొని ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ప్రొఫెసర్ సిద్దార్థ జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డి బి నాగభూషణం బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు చాపల వెంకటేశం మాట్లాడుతూ తెలంగాణ సాధనకు తన జీవితం త్యాగం చేసిన మహానియుడు తెలంగాణ కోసం అలుపు ఎరుగని పోరాటం చేసిన యోధుడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చూసే అవకాశం లేకుండా మరణించిన ఆయన ఆశయ సాధనలో కెసిఆర్ కీలక భూమిక పోషించి జయశంకర్ కల సాకారం చేశారని , జయశంకర్ ఆశయ సాధన కోసం అందరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఖాజా పాషా, పి.సంతోష్, బీర్ల శంకర్, దాసరి దుర్గేశ్, ఖలీల్, షఖిల్, కుమ్మరి క్రిష్ణ రఫిక్, ఇమ్రాన్, పరిపూర్ణం, సింగూర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు. :తెలంగాణ రాష్ట్ర సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బుధవారం జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డి బి నాగభూషణం బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు చాపల వెంకటేశం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితం త్యాగం చేసిన మహానియుడు తెలంగాణ కోసం అలుపు ఎరుగని పోరాటం చేసిన యోధుడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చూసే అవకాశం లేకుండా మరణించిన ఆయన ఆశయ సాధనలో కెసిఅర్ కీలక భూమిక పోషించి జయశంకర్ కల సాకారం



చేశారని , జయశంకర్ ఆశయ సాధన కోసం అందరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఖాజా పాషా, పి.సంతోష్, బీర్ల శంకర్, దాసరి దుర్గేశ్, ఖలీల్, షఖిల్, కుమ్మరి క్రిష్ణ రఫిక్, ఇమ్రాన్, పరిపూర్ణం, సింగూర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ల్యాండ్ క్రాఫ్ట్ వెంచర్ ఐఐటి ఎండీ ఎన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు



రాయికోడ్)
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం పిప్పడ్ పల్లి గ్రామానికి చెందిన అనిల్ కుమార్ జన్మదిన వేడుకలు హైదారాబాద్ పట్టణంలో ల్యాండ్ క్రాఫ్ట్ వెంచర్ ఐఐటీ లో ఘనంగా జరిగాయి.అనంతరం వెచ్చర్ యజమాని ఎన్ శ్రీనివాస్ కేక్ కట్ చేసి వేచర్ లో పని చేసే తన మిత్రులతో ఉల్లాసంగా ఒక్కరినీ ఒక్కరు తినిపించుకొని ఆయనను ఆశీర్వదించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకొని పిల్ల పాపలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించారు.

# తిమ్మాపూర్ అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు





నారాయణ ఖేడ్)
తిమ్మాపూర్ అంగన్వాడీ కేంద్రంలో బుదవారం రోజు తిమ్మాపూర్ అంగన్వాడీ టీచర్ సత్య ఆధ్వర్యంలో,తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది, తల్లి పాల ప్రాముఖ్యతను గురించి అవగాహన కల్పించుట జరిగింది, తల్లి బిడ్డకు పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించాలని, ముర్రుపాలు ప్రత్యేకత ను గురించి అవగాహన కల్పించడం జరిగింది, బిడ్డరోగ్యనికి డబ్బ పాలు మంచిది కాదని,తల్లి పాలే శ్రేయస్కరం అని చెప్పడం జరిగింది, అలాగే తల్లి బిడ్డకు వ్యక్తిగత శుభ్రత మరియు భద్రత కోసం అవగాహన కల్పించడం జరిగింది బిడ్డకు 6 నెలలు పూర్తి అయ్యేదాకా తల్లి పాలు మాత్రమే పట్టించాలి,6 నెలలు పూర్తి అయిన తర్వాత నే త్లలి పాలతో పాటు అదనపు హహరం ఇవ్వాలి, తల్లి కూడా పౌష్ఠిక ఆహారం తీసుకోవాలి ఆకుకూరలు,పాలు గుడ్లు రోజువారీ ఆహారంలో తప్పకుండా ఉండేలా చూస్కోవాలని అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ మున్ని బాయ్ గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది,

# రీ సర్వే ప్రాజెక్టుకు భూ సమస్యలను శాశ్వత పరిష్కారం చూపాలి.

## జిల్లా కలెక్టర్ పి ప్రావన్య



కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాధురి, ఆర్డీవో పాండు, ఉప తాసిల్దార్ మధుకర్ రెడ్డి, ఎంపీడీవో రాజేష్ కుమార్, విజయ్ చారి, రెవెన్యూ సిబ్బంది ఆందోల్ సర్వే మురళీధర్ ఆయా అధికారులు పాల్గొన్నారు

¯ జోగిపేట్
. రీ సర్వే ప్రాజెక్టు పై భూ సమస్యలను శాశ్వత పరిష్కారం చూపేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆదేశించారు. బుధవారం జోగిపేట ఆర్డీవో కార్యాలయం వద్ద రీ సర్వే ప్రాజెక్టు పురోగతిపై కలెక్టర్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. పైలెట్ ప్రాజెక్టు కు భవిష్యత్తులో భూ సమస్యల విషయంలో శాశ్వత పరిష్కారం చూపాలని, రీ సర్వే ప్రాజెక్టు తుది నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. రి సర్వే సంబంధించిన అన్ని రికార్డులు జియో టాకింగ్ చేయడం భూ హక్కుల వివరాలు డిజిటల్ రూపంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా భవిత కేంద్రాన్ని తనిఖీ చేసిన సందర్భంగా ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. భవిత కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న వైద్య, విద్య, రవణ, పునరావస సౌకర్యాలు, బోధన విధానాన్ని విద్యార్థులు ను అడిగారు. రిజిస్టర్ పట్టికను ఆహార నాణ్యత ను పరిశీలించారు. భవిత కేంద్రానికి విద్యార్థులు రెగ్యులర్గా హాజరు అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఫిజియోథెరపీ కౌన్సిలింగ్ స్పీచ్ స్పెషల్ ఎడ్యుకేషన్ సపోర్ట్, ఇందిరమ్మ, ఇండ్ల నిర్మాణం కోసం డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సెండ్ బజార్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు తగిన మోతాదులో ఇసుక అందించడంలో ప్రత్యేక దృష్టి సాధించాలని సూచించారు. అక్రమ రవాణా పై గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు





. నాగలి గిద్ద)
నాగల్ గిద్ద మండల పరిధిలోని శేరి దామర్ గిద్దా గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను 23 గ్రామాల అంగన్వాడీ టీచర్స్ మరియు బాలింతలు,గర్భిణీ స్త్రీలతో కలిసి ఘనంగా నిర్వహించడం జరిగిందని అంగన్వాడీ టీచర్ నిర్మలా మరియు పుణ్యవతి టీచర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో నిర్వచిన తల్లి పాల వారోత్సవాలు,గర్భవతులకు శ్రీమంతలు, అన్నప్రాసన కార్యక్రమంనాకు ముఖ్య అతిథిగా నాగల్ గిద్ద మండల క్లస్టర్ సుపర్వైజర్ ప్రశాంతి, మెడికల్ ఆఫీసర్ జవేరియా బేగం, డాక్టర్. రాజశేఖర్ రెడ్డి, ఎఎన్ఎం సునీత పాల్గొన్నారని అంగన్వాడీ టీచర్ నిర్మలా మరియు పుణ్యవతి టీచర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ జావేరియ బేగం ప్రసంగిస్తూ తల్లి పాల ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు.తల్లిపాలు అమృతం వంటివని,బిడ్డపుట్టిన అరగంటలోపు బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని,మొదటి 6నెలలు ఎటువంటి డబ్బా పాలు పట్టించకుండా తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని అన్నారు.తల్లిపాలలో అన్ని పోషక పదార్థాలు సమపాళ్ళలో ఉంటాయని వ్యాధి నిరోధక శక్తిని పెంపోందిస్తాయనిఅవి మెదడు ఎదుగుదలకు,జ్ఞాపక శక్తిని పెంచడానికి తోడ్పడుతాయని, తల్లికి బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా రక్షణ పొందే అవకాశం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ సూపర్ వైజర్ ప్రశాంతి మాట్లాడుతూ తల్లులకు సరైన పోషణ పోషకాహారం గురించి తగు సలహాలు సూచనలు ఇచ్చారు.పిల్లలకు ఆరు నెలలు నిండిన తర్వాత అనుబంధ పోషకాహారం అందించాలని తల్లులకు చెప్పడం జరిగిందని అన్నారు.
ప్రతినెలా అంగన్వాడీ కేంద్రనికి పిల్లలను తీసుకుని వచ్చి పిల్లల బరువులను, ఎత్తులను చూపించుకోవాలని తల్లులకు వివరించి చెప్పడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్స్ ,జ్యోతి, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ ఆయా ధ్రోపతి, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల12న పాఠశాలలు బంద్ చేసి జయప్రదం చేయమని ఉపాధ్యాయులకు కరపత్రాల అందజేత

## -జేఏసీ నాయకుడు కత్తుల భాస్కర్ రెడ్డి

చేర్యాల,ఆగస్టు06(¯
సిద్దిపేట జిల్లా చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి,పెద్దరాజుపేట,కడవేరుగు గ్రామాలలోనీ ప్రభుత్వ పాఠశాలలను ఈనెల 12న జరిగే చేర్యాల బంద్ కు సహకరించి జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం జేఏసీ నాయకుడు కత్తుల భాస్కర్ రెడ్డి కరపత్రాలను ఉపాధ్యాయులకు అందించాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చేర్యాల రెవెన్యూ డివిజన్ కొరకు జేఏసీ చైర్మన్ రామగళ్ళ పరమేశ్వర్ పిలుపుమేరకు నాలుగు మండలాలలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను ఈనెల 12 న బంద్ చేయమని ఉపాధ్యాయులను కోరాడు.అలాగే అన్ని పాఠశాలలోని ప్రతి విద్యార్థికి చేర్యాల రెవెన్యూ డివిజన్ ఆవశ్యకతను వివరించాడు.అతనితో పోనుగంటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నాడు.



## న్యూఢిల్లీ లో కేంద్ర మంత్రి జితేంద్రసింగ్‌ను కలిసిన ఆంధ్రప్రదేశ్ ఎంపీలు - విజ్ఞాన, సాంకేతిక రంగంలో రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర సహాయం కోరుతూ వినతిపత్రం అందజేత

కావలి,
న్యూఢిల్లీ: ఈరోజు తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకులు లావు శ్రీకృష్ణదేవరాయలు ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ ఎంపీ లైన బీద మస్తాన్ రావు యాదవ్, సాన సతీష్,లక్ష్మీ నారాయణ, దగ్గుమల్ల ప్రసాద్ రావు మొదలగు వారు కేంద్ర మంత్రివర్యులు జితేంద్ర సింగ్ ని పార్లమెంట్లో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైన్స్ అండ్ టెక్నాలజీ, అంతరిక్ష రంగం మొదలగు రంగాలలో చేపట్టవలసిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సహాయం కోరుతూ వినతి పత్రం ఇచ్చారు. వాటిలో కొన్ని క్లుప్తంగా:

1. శ్రీహరికోట పరిసరాల్లో అంతరిక్ష తయారీ కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌ను గుర్తించాలి:
శ్రీఘ్రం అభివృద్ధి చెందుతున్న శ్రీఘరికోట %×ూ=ా% కేంద్రం సాన్నిహిత్యంతో, ఆంధ్రప్రదేశ్‌ను ఉపగ్రహ ఉత్పత్తి, ప్రయోగ వాహనాల అభివృద్ధి, భరతీయ అంతరిక్ష స్థానం ఏర్పాటులో కీలక కేంద్రంగా గుర్తించాలి.

2. స్పేస్ సిటీల స్థాపనకు కేంద్రం సహకారం అవసరం:
శ్రీహరికోట వద్ద మరియు లేపాక్షి సమీపంలో రెండు స్ట్రాటజిక్ స్థలాల్లో స్పేస్ సిటీలు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. వీటికి కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు, విధాన ప్రోత్సాహం అవసరం.

3. బయోటెక్ పార్క్, సూపర్ కంప్యూటింగ్ కేంద్రం, %జూ×=% ల్యాబ్ ఏర్పాటుకు వినతి:
%××ు% తిరుపతి, %××ూజు=%, విశాఖపట్నంలో



జీవసాంకేతిక పార్క్, మరియు %జూ×=% ప్రయోగశాల ఏర్పాటుకు రాష్ట్రం ప్రతిపాదనలు పంపిందని, వీటికి త్వరితంగా ఆమోదం ఇవ్వాలి.

4. అనంతపురం %-% సత్యసాయి జిల్లాల్లో కొత్త డాప్లర్ రాడార్ ఏర్పాటు కీలకం:
వాతావరణ హెచ్చరికల కోసం రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న %ూఔూ=జు% 2.0 కోసం కేంద్ర మద్దతుతో రాడార్ అవసరం ఉంది.

5. అమరావతిలో 'క్వాంటం వాలీ' ఏర్పాటుకు రూ.1000 కోట్లు కేటాయించిన రాష్ట్రం:
6.క్వాంటం కంప్యూటింగ్‌కు కేంద్ర బిందువుగా అమరావతిని తీర్చిదిద్దేందుకు రాష్ట్రం రూ.1000 కోట్ల పెట్టుబడి కేటాయించిందని, నేషనల్ క్వాంటం మిషన్ కింద కేంద్రం సహకరించాలి.

6. పరిశోధన-వినియోగ రంగాల పరంగా కేంద్రం-రాష్ట్రం కలసి ముందడుగు వేయాలి:
ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రం పూర్తిగా సహకరించాలని, అంతరిక్ష, వాతావరణం, బయోటెక్, క్వాంటం రంగాల్లో పెట్టుబడులు రాబట్టేందుకు సహకరించాలని ఎంపీలు స్పష్టం చేశారు.

## విజయ దుర్గ ఆస్థానంలో లక్షకుంకుమార్చన..



కావలి,
రాజువారి చింతలపాలెంలోని శ్రీ విజయదుర్గా ఆస్థాన పీఠంలో వరలక్ష్మి వ్రతం సందర్భంగా లక్షకుంకుమార్చనలు విశేషపూజలు నిర్వహిస్తున్నట్లు పీఠాధిపతి పత్రివీరబ్రహ్మయ్య స్వామి తెలిపారు. అదేవిధంగా ఆశ్రమం 33 వ వార్షికోత్సవ వేడుకలు కూడా భక్తుల సమక్షంలో చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం ఏడున్నర నుంచి పన్నెండున్నర వరకు 5000 మంది ముత్తైదువులచే బంగారు యంత్రం మీద కుంకుమార్చనలు చేయించి, వారికి పసుపు కుంకుమ లు బహుకరించారు న్నట్లు తెలిపారు. విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ కూడా ఉందని వీరబ్రహ్మయ్య స్వామి తెలిపారు.

## అమిత్ షాపై పరువునష్టం కేసులో రాహుల్ గాంధీకి ఊరట

కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో దాఖలైన పరువునష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి బుధవారం ఝార?ండ్‌లోని చాయ్‌బాసా ఎంపీ-ఎమ్మెల్యే కోర్టుకు ఆయన హాజరయ్యారు. రాహుల్ గాంధీ హాజరు అనంతరం న్యాయస్థానం ఆయనకు బెయిల్ మంజూరు చేసింది.2018లో చాయ్‌బాసాలో జరిగిన ఓ బహిరంగ సభలో అప్పటి బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ప్రతిష్ఠకు భంగం కలిగించేలా రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ ప్రతాప్ కుమార్ అనే వ్యక్తి ఈ కేసు దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ప్రత్యేక న్యాయస్థానం, రాహుల్ గాంధీ వ్యక్తిగతంగా హాజరు కావాలని గతంలో ఆదేశాలు జారీ చేసింది. వాస్తవానికి జూన్ 26న హాజరు కావాల్సి ఉండగా, ఇతర కార్యక్రమాల కారణంగా తేదీని మార్చాలని రాహుల్ తరఫు న్యాయవాది ఝార?ండ్ హైకోర్టులో పిటిషన్ వేశారు. దాంతో ఆగస్టు 6న హాజరుకావాలని హైకోర్టు స్పష్టం చేసింది.కోర్టు ఆదేశాల మేరకు రాహుల్ గాంధీ ఈరోజు విచారణకు హాజరయ్యారు. కాగా, ఝార?ండ్ మాజీ సీఎం శిబు సోరెన్ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు రాహుల్ గాంధీ ఇప్పటికే రాష్ట్రానికి వచ్చారు. అంత్యక్రియల అనంతరం ఆయన రాంచీ నుంచి హెలికాప్టర్‌లో చాయ్‌బాసాకు చేరుకున్నారు. రాహుల్ రాక నేపథ్యంలో అధికారులు టాటా కాలేజ్ గ్రౌండ్‌లో ప్రత్యేక హెలిప్యాడ్ ఏర్పాటు చేసి, కోర్టు పరిసరాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. బెయిల్ మంజూరు కావడంతో ఈ కేసులో తదుపరి విచారణ కొనసాగనుంది

# 20 లక్షల ఉద్యోగాల కల్పనకు అందరం కష్టపడి పనిచేస్తున్నాం

**దేశంలో ఏ పార్టీకి ఈ రికార్డు లేదు!**

దేశంలో ఏ పార్టీ సాధించని విధంగా కూటమి ప్రభుత్వం 94 శాతం స్ట్రైక్ రేట్ తో 164 సీట్లను కైవసం చేసుకోవడం జరిగింది. కూటమి ప్రభుత్వంలో ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాం. ఇందుకోసం అందరం కష్టపడి పనిచేస్తున్నాం. ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. క్లస్టర్ విధానంలో పెట్టుబడులను ఆకర్షిస్తాం. ఇందుకు కావాల్సిన ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేస్తాం. అనంతలో ఆటోమొబైల్, కర్నూలు రెన్యువబుల్ ఎనర్జీ, కడప, చిత్తూరును ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గా, నెల్లూరులో ఎయిర్ కండిషనర్స్ వంటి స్పెషలైజ్డ్ మ్యానుఫ్యాక్చరింగ్, ప్రకాశం జిల్లాను సీబీజీ హబ్ గా, గుంటూరు, కృష్ణాను క్యాంటమ్ వ్యాలీ హబ్ గా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలను ఆక్వా హబ్ గా, ఉత్తరాంధ్రను ఫార్మా, డేటా సెంటర్, ఐటీ హబ్ గా, మెడికల్ డివైస్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ గా తయారు చేస్తాం. ప్రతి వంద కిలోమీటర్లకు ఓ క్లస్టర్ ఏర్పాటుచేసి ఆయా రంగాల్లో టాప్ 20 కంపెనీలను తీసుకువచ్చేందుకు కృషిచేస్తున్నాం. దీంతో పాటు నైపుణ్యం పెంపు, నవీన ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది.

**సెప్టెంబర్ 1వ తేదీన నైపుణ్యం పోర్టల్ ను ప్రారంభిస్తాం**

రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో రాష్ట్రానికి అనేక పరిశ్రమలు వస్తున్నాయి. ప్రైవేటు సెక్టార్ తో నైపుణ్యం గల యువతను అనుసంధానించాల్సిన అవసరం ఉంది. సెప్టెంబర్ 1న నైపుణ్యం పోర్టల్ ను ప్రారంభించడం జరుగుతోంది. స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్, సీడాప్ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తాం. ప్రపంచ అవసరాలకు అనుగుణంగా అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది. పునరుత్పాదక ఇంధన రంగంలో ప్రపంచవ్యాప్తంగా అనేక అవకాశాలు ఉన్నాయి. ఇందుకోసం రాష్ట్రం చొరవ తీసుకుని యువతకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తాం. అవకాశాలను అందిపుచ్చుకునేలా యువతను సిద్ధం చేయాల్సిన అవసరం ఉంది. నా ఛాలెంజ్ ను స్వీకరించి సుజ్లాన్ సంస్థ ఇప్పటికే 2 నైపుణ్య శిక్షణా కేంద్రాలను నిర్మించింది. అవి ఇప్పటికే పనిచేస్తున్నాయి.

**గ్రీన్ ఎనర్జీ రంగం ద్వారా యువతకు విస్తృత అవకాశాలు**

గ్రీన్ ఎనర్జీ రంగం ద్వారా మహిళలకు వారి గ్రామాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. యువగళం పాదయాత్ర సమయంలో అనంత జిల్లాలోని కియా యాన్సిలరీ యూనిట్స్ లో మహిళలు పనిచేయడం చూశాను. ఓ మహిళ నా వద్దకు వచ్చి నాతో పాటు నడిచారు. ఏం చేస్తున్నారని ఆ మహిళను ప్రశ్నించగా.. తాను కియా యాన్సిలరీ యూనిట్స్ లో పనిచేస్తున్నానని, గతంలో సాధారణ గృహిణిగా ఉన్న తాను ఇప్పుడు నెలకు రూ.40 వేలు సంపాదిస్తూ కుటుంబానికి అండగా నిలిచానని గర్వంగా చెప్పారు. ఇప్పుడు కుటుంబంలో తనకు ఎంతో గౌరవం దక్కుతోందని చెప్పారు. ఒక్క కియా పరిశ్రమ వల్ల అనంతపురం జిల్లాలో వచ్చిన మార్పు ఇది.
గ్రీన్ ఎనర్జీ రంగంలో కూడా విస్తృత అవకాశాలు ఉన్నాయి. అందుకే విండ్, సోలార్, రెన్యువబుల్, పంప్డ్ స్టోరేజీ, సీబీజీ ప్రాజెక్టులపై ప్రధానంగా దృష్టిసారించాం. 20 లక్షల ఉద్యోగాల కల్పనపై గౌరవ సీఎం చంద్రబాబు గారు చాలా పట్టుదలతో ఉన్నారు. దీనిని చాలా ప్రాముఖ్యతగా తీసుకున్నాం. ఇందుకోసం ప్రైవేటు సెక్టార్ తో కలిసి పనిచేస్తాం. ఓంక్యాప్ ద్వారా యువతకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం... అని మంత్రి నారా లోకేశ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఏపిఎస్-ఎస్ డిసి ఛైర్మెన్ బూరుగుపల్లి శేషారావు, ఎన్ఆర్ఈడీసీఏపీ వైస్ ఛైర్మెన్ కమలాకర్ బాబు, స్వనీతి ఇనీషియేటివ్ సీఈఓ రీత్వికా భట్టాచార్య పాల్గొన్నారు.

## సబితా ఇంద్రారెడ్డికి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలి

### -: హరీశ్ రావు

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పట్ల కాంగ్రెస్ నేతలు వ్యవహరించిన తీరు పట్ల మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ ఒక మహిళా శాసనసభ్యురాలి పట్ల ఇంత దారుణంగా వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. సాక్షాత్తు ఒక మంత్రి సమక్షంలో సబితపై కాంగ్రెస్ నేతలు గూండాల మాదిరి వ్యవహరిస్తూ బెదిరింపులకు పాల్పడుతుంటే... పోలీసులు వారితో కలిసి సబితపై దౌర్జన్యానికి పాల్పడటం దారుణమని అన్నారు. సబిత పట్ల అమర్యాదగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హోంమంత్రిగా కూడా ఉన్న రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని అన్నారు. రౌడీ మూకల దాడులకు బీఆర్ఎస్ పార్టీ భయపడదని చెప్పారు. ప్రజాక్షేత్రంలో మీ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని అన్నారు.

## వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన జనార్ధన రాజు

: కార్వేటినగరం
కార్వేటినగరం మండలం వ్యవసాయ సహకార సంఘ అధ్యక్షులుగా మాదిరాజు జనార్దన్ రాజు రాజు ఎన్నికయ్యారు ఈ పదవి రావడానికి కృషిచేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం.థామస్ కృతజ్ఞతలు తెలిపారు. కార్వేటినగరం మండల టిడిపి ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపినారు,ఈ సందర్భంగా జనార్దన్ రాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో క్షేత్రస్థాయి నుంచి అనగా , 1979 సింగిల్ విండో డైరెక్టర్, 1988 నుండి 1995 వరకు సర్పంచ్ 1995 కృష్ణపురం ప్రాజెక్ట్ చైర్మన్ కార్వేటినగరం మండలం పార్టీ అధ్యక్షులుగ 7 విడతలు మొత్తం 14 సంవత్సరాలుగా 2014 న ఎంపీపీ గ 2021 తెలుగు రాష్ట్ర రైతు కార్యనిర్వక కార్యదర్శిగ తెలుగుదేశం పార్టీ కోసం కృషి చేసినందుకు,నా సేవలను గుర్తించి ఈ పదవి రావడం నాకు ఎంతో గర్వంగా ఉందని జనార్ధన రాజు తెలిపారు.

## జన్ ధన్ ఖాతాదారులకు రీ-కేవైసీ తప్పనిసరి

ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన (పీఎంజేడీవై) ఖాతాదారులకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) ఒక ముఖ్యమైన ప్రకటన జారీ చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న జన్ ధన్ ఖాతాదారులు సెప్టెంబర్ 30 నాటికి తమ రీ-కేవైసీ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఖాతాదారుల సౌలభ్యం కోసం గ్రామ పంచాయతీ స్థాయిలోనే ప్రత్యేక శిబిరాలను నిర్వహించాలని బ్యాంకులను ఆదేశించింది. జూలై 1న ప్రారంభమైన ఈ కార్యక్రమం సెప్టెంబర్ 30 వరకు కొనసాగుతుంది.ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన పథకం ప్రారంభమై పదేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం తెలిపారు. నిబంధనల ప్రకారం, యాంటీ-మనీ లాండరింగ్ ప్రోటోకాల్స్‌లో భాగంగా ప్రతి పదేళ్లకు ఒకసారి కస్టమర్ వివరాలను ధృవీకరించుకోవడం తప్పనిసరి అని ఆయన వివరించారు. ఈ ఏడాది పెద్ద సంఖ్యలో జన్ ధన్ ఖాతాలకు కేవైసీ అప్‌డేషన్ గడువు ముగియనుందని, గడువులోగా రీ-కేవైసీ పూర్తి చేయని ఖాతాలపై లావాదేవీల పరిమితులు విధించడం లేదా తాత్కాలికంగా సస్పెండ్ చేసే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమం కింద దేశవ్యాప్తంగా సుమారు లక్ష గ్రామ పంచాయతీలలో బ్యాంకులు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నాయి. ఈ క్యాంపులలో రీ-కేవైసీ సేవలతో పాటు, కొత్త బ్యాంక్ ఖాతాలు తెరవడం, సూక్ష్మ బీమా, పెన్షన్ పథకాలలో చేరడం, వినియోగదారుల ఫిర్యాదులను పరిష్కరించడం వంటి సేవలను కూడా అందిస్తున్నాయి.2014లో ప్రారంభమైన జన్ ధన్ యోజన ద్వారా ఇప్పటివరకు 55 కోట్లకు పైగా బ్యాంకు ఖాతాలు తెరిచారని, దీనివల్ల కోట్లాది మంది పౌరులు బ్యాంకింగ్ వ్యవస్థలోకి అడుగుపెట్టారని ప్రధాని నరేంద్ర మోదీ ఈ పథకం పదో వార్షికోత్సవం సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిరంతరాయంగా అందాలన్నా, బ్యాంకింగ్ సేవలకు ఎలాంటి ఆటంకం కలగకూడదన్నా జన్ ధన్ ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, సెప్టెంబర్ 30లోగా తమ రీ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## విద్యార్థులకు క్రమశిక్షణ అలవర్చుకోవాలి

: కార్వేటినగరం కార్వేటి నగరంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ విద్యాసంస్థల్లో ఎస్ ఎల్ ఎన్ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలని, క్రమశిక్షణతోనే ఉన్నత విద్యా లక్ష్యాలు నెరవేర్చుకోవచ్చని కళాశాల కరస్పాండెంట్ ధనంజయ రెడ్డి తెలిపారు. ప్రణాళిక బద్ధంగా చదవడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని డైరెక్టర్ దిలీప్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ వెంకటేష్, పురుషోత్తం ప్రిన్సిపాల్ కిషోర్, వైస్ ప్రిన్సిపాల్ దుర్గాభవాని ,లెక్చరర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కామిదొడ్డి గంగమ్మ ఆలయ మహాకుంభాభిషేకం వేడుకలు.



బైరెడ్డిపల్లి
బైరెడ్డిపల్లి మండలం లోని పెద్దచెల్లారగుంట గ్రామపంచాయతీ కామిదొడ్డి లో నెలకొన్న శ్రీ కామిదొడ్డి గంగమ్మ ఆలయంలో బుధవారం ఘనంగా మహాకుంభాభిషేకం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్ఠ, గోపుర కళశ ఆరాధన,ప్రాణప్రతిష్ఠ హోమం,శాంతి హోమం,ప్రయశ్చిత్త హోమం,మహాకుంభాషేకం అలంకారం,,సేవాకాలం,రాష్ట్ర ఆశీర్వాదం, శాత్తుమొరయి,మహామంగళహారతి కార్యక్రమంలు ను వేదపండితులు కృష్ణమూర్తిఆచార్యులు బృందం చే శాస్త్రోక్తం గా కొనసాగింది. ఈ కార్యక్రమంలో 11 గ్రామాల ప్రజలు,మండలం లోని వివిధ గ్రామాల ప్రజలు, వైకాపా రాష్ట్ర కార్యదర్శి మొగసాల కృష్ణమూర్తి, ఎం.పి.పి మొగసాల రెడెప్ప,సర్పంచ్ నారాయణరెడ్డి,నాయకులు రెడెప్ప,ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం జరిగింది.

